DEPT. OF INFORMATION & PUBLIC RELATIONS,
GOVT. OF ANDHRA PRADESH, HYDERABAD.
NEWS PAPER RECORDS
FILE COPY

DEPT. OF INFORMATION & PUBLIC RELATIONS,
GOVT. OF ANDHRA PRADESH, HYDERABAD.
NEWS PAPER RECORDS
FILE COPY

సంపుటం 11 సంచిక 275

స్థాపితము 1925 రిజిష్టరు H నం 45

గోలకొండపత్రిక

హైద్రాబాద్ 3-9-1958 బుధవారం

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఏ

4 పేజీలు 7 నయాపైసలు

రాష్ట్ర ధాన్య వ్యాపారస్తుల మహాసభ

హైద్రాబాద్, సెప్టెంబర్ 2

ఆంధ్ర ప్రదేశ్ ధాన్యం మరియు నూనెగింజల వ్యాపారస్తుల సంఘ తొలి మహాసభకు రాష్ట్ర హోంమంత్రి కె. వి. రంగారెడ్డిగారు ప్రారంభోత్సవం చేస్తారు. ఇవి 13, 14 తేదీలలో హైద్రాబాద్‌లో జరుగగలవు.

ఈ వార్షికసభలో ధాన్యవ్యాపారస్తుల కార్యకలాపాలను సుసంఘటితం చేయడం వారి ఇబ్బందుల నివారణకు కృషిని ప్రారంభించడం ఈ వ్యాపారాన్ని పెంపొందించుటకు వలసినచర్యలను తీసుకొనడంపై నిర్ణయాలు జరుగుతవి.

రాజేంద్ర ప్రసాద్ జపాన్ పర్యటన

కొత్తఢిల్లీ, సెప్టెంబర్ 2

రాష్ట్రపతి డాక్టరు రాజేంద్ర ప్రసాద్ జపాన్ పర్యటనకై ఈనెల 25వ టోకియోకు బయలు దేరగలరని నేడు ప్రకటించబడినది.

జపాన్ ప్రభుత్వం మరియు జపాన్ చక్రవర్తి ఆహ్వానంపై భారత రాష్ట్రపతి ఈ పర్యటనకు వెళ్ళుచున్నారు. సెప్టెంబరు 28 నుండి ప్రారంభం కాగల ఈ పర్యటన అక్టోబరు 4 తో పూర్తికాగలదు. రాష్ట్రపతి వెంట ఈ పర్యటనలో కేంద్ర వాణిజ్యమంత్రి నిత్యానంద కనుంగో ప్రసిడెంటు కార్యదర్శి ఎ. వి. పాయ్, విదేశాంగ కార్యదర్శి ఎస్. దత్ ఉండగలరు.

గోదావరి వరదలతో ధవళేశ్వరం ఆనకట్టకు ప్రమాద స్థితి

గంటకు అంగుళం చొప్పున నీరు పెరుగుతున్నవైనం

పదిలక్షల ఎకరాల డెల్టాభూములలో పంటకు నష్టంకలిగే సూచనలు

పరిస్థితిని తట్టుకొనడానికి ప్రభుత్వ సన్నద్ధత

హైద్రాబాద్, సెప్టెం 2

గోదావరి నది నీరు ధవళేశ్వరం ఆనకట్ట వద్ద గంటకు ఒక అంగుళం చొప్పున పెరుగుచుండటంతో ఈ ఆనకట్టకు గండ్లుపడే ప్రమాదం కాన్పిస్తున్నది, వరదలు ఇంకా ముంచుక వచ్చినచో డెల్టా ప్రాంతంలోని పది లక్షల ఎకరాల పరిచేలకు ఇతర తోటలకు నష్టం కలిగే అవకాశాలు కలవు.

గోదావరి నదిపై ధవళేశ్వరం ఆనకట్ట వరదకట్ట 17 అడుగులవరకూ పెరిగిందనీ, రేపు ఉదయానికి 18 అడుగులకు పెరుగుతుందనీ యిక్కడికి చేరిన సమాచారం ద్వారా తెలుస్తున్నది. ఇదే జరిగితే ఈ ఆనకట్టకు గండ్లు తప్పవనుకొంటున్నారు.

మూడడుగుల ఎడముతో పన్నెండు అడుగుల గరిష్ట మట్టానికి ఈ ఆనకట్ట నిర్మించబడింది.

1958 వరదలలో మట్టం 19,2 అడుగులకు వచ్చింది.

రెవిన్యూ, పబ్లిక్ వర్క్సుశాఖల ఉద్యోగులు, పోలీసులు రాత్రింబవళ్ళు కాపలా కాస్తున్నారు. అదనపు రిజర్వు పోలీసుదళం ధవళేశ్వరానికి పంపబడింది.

రాజమండ్రివద్ద గోదావరినీటిమట్టం పెరగడంతో ప్రభుత్వ ఆర్టు కళాశాల, ట్రెయినింగ్ కళాశాలలు నున్నగు సురక్షిత ప్రాంతాలకు తరలిపోవలసిందిగా పల్లపు ప్రాంతాలలో నివసించే ప్రజలకు అధికారులు సలహా యిచ్చారు.

వేటిమధ్యాహ్నం గోదావరి వంతెనవద్ద నీటిమట్టం 62 అడుగులున్నది.

తూర్పు గోదావరి జిల్లా కలక్టర్ ఫ్లడ్ కమిటీని సమావేశపరిచి ఏమైనా ప్రమాదం సంభవించే పక్షంలో సహాయకార్యక్రమాల్ని గురించి చర్చించారు.

రేపు ఉదయానికి ధవళేశ్వరంలో నీటిమట్టం 18 అడుగులకు పెరగగలదని జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ ఎల్. జె. విక్టర్ అన్నారు. అందువలన నేటి రాత్రిలో గా పల్లపు ప్రాంతాల ప్రజలు ఖాళీ చేయాలన్నారు.

ఇంతవరకూ నదీతీరపు కట్ట సురక్షితంగా ఉంది. దానిని బాగా కాపలా కాస్తున్నారు.

గోదావరిలో నీటిమట్టం క్షణక్షణానికి పెరుగుచున్నది. ఈ పెరుగుదల గంటకు ఒక అంగుళం చొప్పున ఉన్నది. ఇందువల్ల ఆందోళన అధికమవుతున్నది. రాజమండ్రి పట్టణంలోని పల్లపు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలించబడుతున్నారు. రిజర్వుపోలీసు, పి-డబ్ల్యు-డి- అధికారులు ప్రజలకు సహాయం చేయడానికి పరిస్థితిని ఆదుర్దాగాఅవలోకిస్తున్నారు. వరద ప్రమాద పరిస్థితుల ఎదుర్కొనుటకు అన్ని ఏర్పాట్లు చేయబడినవి. అయితే ఇప్పుడు వర్షాలు లేకపోవడం వల్ల కడం మరియు శబరి ఉపనదులందు వరదనీటిఉద్ధృతం తగ్గుముఖం పట్టినదని అందువల్ల విపరీతమై నష్టం కలుగ గూడదని గూడా భావింపబడుచున్నది అవసరమైనచో రాష్ట్ర రెవిన్యూ మంత్రి కళావెంకటరావు ఇరిగేషన్‌మంత్రి కె.వి. నరసింగరావు గారలు రాజమండ్రికి వెళ్ళసిద్ధంగా ఉన్నారు ధవళేశ్వరంవద్దగల ప్రమాద చిహ్నానికి మూడు అడుగులు పైగా నీరువచ్చిన డెల్టాప్రాంతంలోని పది లక్షల ఎకరాల పరిచేలకు తోటలకు నష్టం కలిగే సూచనలున్నవి.

(లోపలి పేజీల్లో మరికొన్నివివరాలు.)

భారతదేశంలో అణుశక్తి వినియోగం

శ్రీ హోమి భాభా వివరణ

బొంబాయి, సెప్టెం 2

భారత అణుశక్తి కమిషన్ అధ్యక్షుడు శ్రీ హోమీభాభా నిన్న ఇక్కడ ప్రారంభమైన అణుశక్తి శాంతికాల ఉపయోగాల అంతర్జాతీయ మహాసభలో ప్రసంగిస్తూ భారత దేశంలోని కొన్ని ప్రాంతాలలో అణుశక్తి యంత్రాలు తక్కువ ధరకు విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయగలవన్నారు. అయితే ఈ అణుయంత్రాగారాల్ని నిర్మించడానికి కోట్లకొలదీ ఖర్చౌతుందన్నారు.

భారతదేశం జాతీయ సమాజ సంపదలనుండే అణుశక్తిని ఉపయోగిస్తుందిగాని దిగుమతి చేసుకోదని ఆయన అన్నారు.

11 కమ్యూనిస్టు టార్పెడో బోట్లు మునుక

జాతీయ చైనా నౌకాదళం ఘనవిజయం

తైపే, సెప్టెం 2

ఈనేల ఉదయం జాతీయ చైనా నౌకాదళంవారు కమ్యూనిస్టు నౌకాదళంతో జరిగిన పోరాటంలో కనీసం 11 కమ్యూనిస్టు టార్పెడో బోట్లను ముంచివేశామని ప్రకటించారు.

ఫార్మోజాతీరంలో గత 20 దినాలుగా పొగుతున్న పోరాటంలో యిది జాతీయ చైనావారికి పెద్ద విజయంగా భావించబడుతున్నది.

ఐదు కమ్యూనిస్టు టార్పెడోబోట్లు మునిగిపోయాయి. మరో ఆరుబోట్లు పేలిపోయాయి. ఒకటి మాత్రం అదృశ్యమైంది.

క్విమోయ్ తీరంలో కావలా కాస్తున్న జాతీయ చైనా బోట్లమీద గత రాత్రిమంది కమ్యూనిస్టులు దాడి జరిపారట.

కడండాంకు గండ్లు

లోకసభలో విరామ తీర్మానం త్రోసివేత

ఆప్రాంతానికి నిపుణుల్ని పంపాలని ఆచార్యరంగా

న్యూఢిల్లీ, సెప్టెంబరు 2

ఆంధ్రప్రదేశ్‌లో కడం ప్రాజక్టుకు గండ్లుపడి రు. 2 కోట్ల వరకూ నష్టం సంభవించిన విషయమై చర్చించడానికి ఉద్దేశించబడిన వాయిదా తీర్మానానికి అనుమతి యివ్వడానికి నేడు లోకసభలోస్పీకర్ శ్రీఅనంతశయనంఅయ్యంగార్ నిరాకరించారు.

అది రాష్ట్ర ప్రాజక్టు అనీ, దానిని నిర్మాణంలో కేంద్రానికి ప్రత్యక్ష బాధ్యత లేదనీ విద్యుచ్ఛక్తి, నీటిపారుదల శాఖ ఉపమంత్రి శ్రీ సైనుద్దీన్ పాషిఅన్నారు. అయితే ఆంధ్రప్రదేశ్ నుండి సమాచారాన్ని సేకరించి సభకు అందజేస్తానని ఆయన హామీ యిచ్చారు.

శ్రీ ఎన్. జి. గోరె (బొంబాయి) ఈ ప్రాజక్టు రాష్ట్రానిదే అయినా కేంద్రం డబ్బును యిచ్చినదనీ, అందువలన అట్టి డాం "కొట్టుకొని" పోతుంటే కేంద్రంకూడ బాధ్యతవహించాలనీ అన్నారు. వర్షాకాలం ప్రారంభం కావడానికి ముందు అట్టి డాంలు వంటివన్నీ తడిబిళ చేయడానికి కేంద్రము నిపుణుల్ని పంపాలని ఆయనన్నారు.

ఆచార్య ఎన్. జి. రంగా (ఆంధ్ర) స్థానిక ప్రభుత్వాలకు సలహా యివడానికి అట్టిచోట్లకు కేంద్రంనిపుణుల్ని పంపాలన్నారు.

పెద్దప్రాజక్టు అయితేతప్ప కేంద్రం మొత్తంమీద డబ్బును యిస్తుందే గానీ ఏదో ప్రత్యేక ప్రాజక్టుకు డబ్బుయివ్వడం లేదని శ్రీ హాథి అన్నారు.

మద్రాసు-ఢిల్లీ డిలక్స్ రైళ్ళరద్దు

న్యూఢిల్లీ, సెప్టెం 2

మధ్య ఇండియాలో అత్యధికంగా వర్షాలు పడుతున్నందున మద్రాసు నుండి నడిచే ఢిల్లీ డిలక్స్ రైలు రద్దు చేయబడింది. అలాగేఢిల్లీనుండిబయలు దేరేడిలక్స్‌రైలుకూడనిన్ననడువలేదు.

స్థాపితము : 1914 ఫోన్ : 4907

నిత్యం వాడుటకు, శుభకార్యములకు, నూతనడిజైనులలో గొప్పస్టాకు

నీలకంఠం నరసిములు

చేనేత, సిల్కు, నూలు బట్టల దుకాణము

సుల్తాన్‌బజార్. హైద్రాబాద్.

గమనిక :— మాకు బ్రాంచీలు లేవు.

విచిత్రమైన గాజుబంతి!

గుంటూరు, సెప్టెం 2

ఇక్కడికి ముప్పదిమైళ్ళ దూరంలో గల బాపట్లసమీపంలో సముద్రతీరాన విచిత్రమైన గాజుబంతి నిన్న కాన్పించినది. ఇది 42 అంగుళాలవ్యాసాన్ని కలిగిఉన్నది. బరువు పదిపౌండ్లు, పలువురు యీ వింతవస్తువును చూస్తున్నారు. తెనాలి తహసిల్ ఆఫీసులో పోలీసు కస్టడీలో ఉంచబడిన దీనిని స్థానిక వ్యవసాయ కళాశాల ఫొఫెసర్లు పరిశీలించి ఇది బహుశః ప్రైమ్ బాంబుగాని లేక ఇందు ఆరోగ్యానికి భంగంకలిగించే కీటకాలుగాని ఉండవచ్చునని అభిప్రాయపడినారు.

నేను ఢిల్లీవెళ్లి ప్రయత్నిస్తాను

సరిహద్దువివాదమును గూర్చి పాక్ ప్రధాని ప్రకటన

కరాచి, సెప్టెంబర్ 2

పాక్ ప్రధాని మలిక్ ఫిరోజ్‌ఖాన్ నూన్ తాము ఢిల్లీకివెళ్లి ఇండో-పాక్ సరిహద్దు వివాద పరిష్కారానికి ప్రయత్నించగలమని ఇట్టి ప్రయత్నం చేయడంలో దోషమేమీ లేదని పత్రికాప్రతినిధులకు నేడుతెలిపారు.

కార్యదర్శులస్థాయిలోజరిగినసంప్రదింపులు పూర్తిగా విఫలమైనాయనిమీరు ప్రకటన చేసినమీదట మీ ప్రయత్నం ఫలించగలదన్న ఆశా భావం కలదా? అని వేసిన ప్రశ్నకు పైసమాధాన మిచ్చారు.

అఫ్గాను ఉపప్రధాని చైనా ప్రయాణం

కొత్తఢిల్లీ, సెప్టెం 2

చైనా ప్రజా రిపబ్లిక్ ఉపప్రధాని ఆహ్వానంపై అఫ్గాన్ ఉపప్రధాని విదేశాంగమంత్రి అగు సర్దార్ మహ్మద్ నయీమ్ అక్టోబర్ 16న చైనాసుహృద్భావ పర్యటనకై బయలుదేరగలరు.

మూతబడిన పరిశ్రమల పునరుద్ధరణ

పనివారల సహకార సంస్థలు పూనుకొనడమే ఉత్తమమని బొంబాయి కార్మికమంత్రి

బొంబాయి, సెప్టెంబర్ 2

జాతీయీకరణ మరియు ప్రయివేటు పెట్టుబడిదారీ తత్వ ప్రమాదాలకు ప్రత్యామ్నాయం పనివారల సహకార సంస్థ లేనని బొంబాయి కార్మికమంత్రి శాంతిలాల్‌షా నేడు ఇక్కడ అభిప్రాయ పడినారు.

మూతపడిన పరిశ్రమల ప్రభుత్వం స్వాధీనం చేసుకొని నడుపడానికైనా వానికి వివిధకార్మికశాసనాలు వర్తింపుకాకుండా ప్రభుత్వానికి 'అధికారమిచ్చే వి వాదాస్పదమయిన బిల్లుపై చర్చకుసమాధానమిస్తూ మూయబడిన పారిశ్రామిక సంస్థలను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని నడుపాలని కోరడంకన్నా కార్మికులు సహకార సంస్థలుగా ఏర్పడి అట్టివానిని నిర్వహించడమే ఉచితమని సలహాఇచ్చారు.

కాళికా కిరీటం కూడా అపహరణ!

న్యూఢిల్లీ, సెప్టెంబరు 2

హిందువులు పూజించే "భయంకరియైన" కాళికాదేవి కూడా తన కిరీటాన్ని అపహరించిన దొంగను ఏమీ చేయలేకపోయింది!

బైక్రోడ్ రోడ్‌లోని కాళికాలయంలో ఆదివారంనాడు ఈ దొంగతనం జరిగింది. రోజూ వందలాదిభక్తులు ఈ దేవాలయానికి వస్తుంటారు. దేవాలయంవెనుక పూజారి పూజకు ఉపయోగించే పాత్రల్ని శుభ్రం చేస్తుండగా ఒక దొంగవచ్చి వెండి కిరీటాన్ని అపహరించాడు. దీనిని దక్షిణ దేశంనుండి వచ్చిన ఒక భక్తుడు లోగడ బహూకరించి ఉన్నాడు.

ప్రివెంటివ్ మెడిసిన్ ఇన్‌స్టిట్యూట్ క్రొత్తభవనం

రాష్ట్ర ముఖ్యమంత్రిచే శంకుస్థాపన

హైద్రాబాద్, సెప్టెం 2

పక్షపాతం చూపకుండా అందరికీ సమానంగా వైద్య సేవ లభించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నీలం సంజీవ రెడ్డిగారు నేడుపేర్కొన్నారు. వైద్య ఆరోగ్య సేవల జాతీయీకరణ తప్పని సరిగా అవసరమని సూచించారు.

అయితే యీ సర్వీసుల జాతీయీకరణ వెంటనే జరిగేదికాదని ఒకటి రెండు దశాబ్దాలు పట్టవచ్చునని అభిప్రాయపడినారు ముఖ్యమంత్రి.

ప్రివెంటివ్ మెడిసెన్ ఇన్‌స్టిట్యూట్‌కు రు. 2 లక్షలతో నిర్మించబడే కొత్తవిభాగానికి ముఖ్య మంత్రి నేడు శంకుస్థాపనను చేశారు. వైద్య పరిశోధనలకై యెక్కువ సౌకర్యాల కల్పించవలసి ఉన్నదని ఇప్పటివరకు వైద్య పరిశోధనలో ఆంధ్ర ప్రదేశ్ మద్రాసులోని కింగ్ ఇన్‌స్టిట్యూట్‌పై ఆధారపడవలసివస్తున్నదని అన్నారు.

ఒక వైద్య విషయములోనే కాక అన్నిశాఖలకు పరిశోధనా విభాగాలు అవసరమన్నారు వీరు.

మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్ మేజర్ కె. ఎస్. రావు ఈ సందర్భములో మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం యేర్పడినతరుణంలో అయిదు సంవత్సరాలవరకు ఈ రాష్ట్ర వైద్య పరిశోధన అవసరాల మద్రాసులోని కింగ్ ఇన్‌స్టిట్యూట్ తీర్చాలని ఒప్పందము చేసుకోబడినదని వచ్చేనెలతో కాంట్రాక్టు కాలపరిమితి అయిపోతున్నదని మన రాష్ట్రప్రభుత్వం ఇందుకుగాను రు. 36 లక్షలు మద్రాసుకు చెల్లించవలసి ఉన్నదని వివరించారు.

ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ డాక్టర్ వై. యస్. నారాయణరావు ప్రజల వైద్యసౌకర్యాలు బాగా అందుబాటులో ఉండాలంటే ప్రభుత్వ డాక్టర్లు ప్రయివేటు ప్రాక్టీసు చేసుకోవడాన్ని నిషేధించాలన్నారు.

వరంగల్ పట్టణ దళిత జాతి సంఘం

వరంగల్, సెప్టెంబరు 2

వరంగల్ పట్టణ దళితజాతి కార్యకర్తల సమావేశం జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీ సత్యనారాయణ అధ్యక్షతన నేటి సాయంత్రం జరిగినది ఇందు పట్టణ దళితజాతి సంఘ నిర్మాణానికి నిర్ణయం జరిగినది. ఎన్నుకోబడిన కార్యవర్గం ఇలా ఉన్నది:

అధ్యక్షులు వేల్పుకొండ నర్సయ్య, ఉపాధ్యక్షులు వేల్పు వీరయ్య, కార్యదర్శి రామస్వామి, సహాయకార్యదర్శి కలకుట్ల కొండయ్య, కోశాధిపతి వీరాస్వామి.

వీరు కాక ఇంకొక పదిమంది సభ్యులు ఎన్నుకోబడినారు

నిరుద్యోగ సమస్య కేంద్రం బాధ్యతక్రిందికి వస్తుందా?

లోకసభలో భిన్నాభిప్రాయాలు

కొత్తఢిల్లీ, సెప్టెం 2

ఉత్తర ప్రదేశ్‌లోని బారెల్లిలోఆరుగురు సభ్యుల కుటుంబం నిరుద్యోగ బాధకుతాళలేక ఆత్మహత్యచేసుకొన్న దాన్ని గూర్చి వాయిదా తీర్మానాన్ని చర్చకు పెట్ట లోకసభ స్పీకర్ నిరాకరించడంపై ముగ్గురు సోషలిస్టుసభ్యులు నేడు వాకౌట్ చేశారు.

ఈ సోషలిస్టు సభ్యులు మరియు ఎస్. మహంతి (జి. పి. ఒరిస్సా) నిరుద్యోగసమస్య కేంద్రప్రభుత్వపరిధిలోనిదని భారత దేశంలో ఏ ప్రాంతములోనయినా ఎవరయినా ఆకలివల్ల చచ్చినచో అది కేంద్రం బాధ్యతే కాగలదని వారించగా స్పీకర్ అందుకు విరుద్ధంగాతమఅభిప్రాయాలవెల్లడించారు.

"నిరుద్యోగం దేశమంతటాఉన్నది. ఇది కేంద్రబాధ్యత అని గిరిగీచిచూపుటకు వీలులేదు విద్యా, నీటిపారుదల, ఆహారం, ఆరోగ్యం మున్నగువిషయాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యతలు స్పష్టంగా నిర్వచింపబడాలని స్పీకర్ అన్నారు. ఆహారసమస్యా పరిష్కారంలో కేంద్రం సహాయ పడటానికి అన్నివిధాలా కృషి చేస్తున్నదన్నారు.

వాకౌట్ చేసినవారు బ్రజ్ రాజ్ సింగ్, వై. ఎన్. జాధవ్, జగదీశ్ అవస్థలాల్.

సోవియట్ వైద్యవిజ్ఞాన శాస్త్రపరిషత్తు

మాస్కో, సెప్టెం 2

సోవియట్ వైద్య విజ్ఞానశాస్త్ర పరిషత్తుకు చెందిన మాస్కో ప్రయోగ జీవశాస్త్ర సంస్థశాస్త్రజ్ఞులు అంకురులలో పరిగ్గా లేని అవయవాలను పునరుద్ధరించడంలో కృతకృత్యులయ్యారు.

ప్రాణులలో యీ విధంగా అవయవాలను వృద్ధిచేసుకొనే లక్షణాల చాలా యెక్కువగాఉంటాయని నిరూపితమయింది. కాని యిది చాలా వరకు అవి యే పరిస్థితులలో జరుగుతుందో వాటిమీద ఆధారపడి ఉంటుంది- కాబట్టి అత్యంత అనుకూల పరిస్థితులను తీసుకోవడమో, లేక కృత్రిమంగా వాటిని సృష్టించడమో చేసి కొన్ని అవయవాలను బాగుచేయవచ్చును. ఉదాహరణకు, జంతువుపై ప్రయోగాలుజరిపి మామూలు ప్రమాణంలో యేదో వంపు మాత్రమే. ఉన్నటువంటి గుల్మాన్ని (స్ప్లీన్) పునరుద్ధరించారు. అదితర్వాత తర్వాత బాగాపనిచేస్తూఉన్నది. ఇలాగే కాలేయాన్నికూడా పునరుద్ధరించవచ్చును.

అల్జీరియా స్వాతంత్ర్య సాధనకు గాంధీజీ విధానం సరిపడదు

అల్జీరియా జాతీయ విమోచన ఫ్రంటు ప్రతినిధి షెరిఫ్ జలాల్‌చే కారణాల వివరణ

హైద్రాబాద్, సెప్టెం 2

అల్జీరియా జాతీయ విమోచన ఫ్రంట్ ప్రతినిధి షెరిఫ్ జలాల్ నేటి ఉదయం రిట్జి హోటల్‌లో పత్రికా విలేఖరులతో ముచ్చటిస్తూ ఫ్రెంచి సామ్రాజ్యవాదులనుండి స్వాతంత్ర్యాన్ని సాధించడానికి గాంధీజీ పద్ధతి అల్జీరియాకు ఉపయోగపడదన్నారు.

అల్జీరియాలోని పరిస్థితి భారతదేశంలోని పరిస్థితి కంటే భిన్నమైనదని అయనన్నారు భారతదేశంలో బ్రిటిష్ వారిని పంపించి వేయడానికి జరిగిన ఉద్యమం జయప్రదమైనది. అల్జీరియాలో అదేమీపని జరగదు భారతీయుల సంఖ్య 30 కోట్లకు మించి ఉన్నందున వారు శాంతియుతంగానే స్వాతంత్ర్యాన్ని సంపాదించగలిగారు. కాని అల్జీరియన్ల సంఖ్య 1 కోటికి పైబడి మాత్రమే ఉన్నది. అల్జీరియా పరిపాలనను పూర్తిగా ఫ్రెంచి ప్రభుత్వమే నిర్వహిస్తున్నది. భారతదేశంలో బ్రిటిష్‌వారు ఉన్నత స్థాయిలోనే జోక్యం కల్గించుకొనేవారు. అదిగాక భారతదేశాన్ని పాలించిన పూర్వ బ్రిటిష్ ప్రభుత్వంకంటె ప్రస్తుత ఫ్రెంచి ప్రభుత్వం భిన్నమైనది. ఫ్రెంచివారు అల్జీరియా సంస్కృతి అనేది లేకుండాచేసి తమ సంస్కృతిని రుదగోరుతున్నారు. అందువలన శతాబ్దం పాటు శాంతియుత సమరం జరిపిన తరువాత అల్జీరియా ప్రజలు ఆయుధాల్ని చేపట్టారు.

అమెరికా బ్రిటన్‌ల అండదండలు ఫ్రాన్సుకు లేకుంటే అల్జీరియానుండి విమోచన ఫ్రంటు ఏనాడో వారిని బహిష్కరించి ఉండేదని జలాల్ అన్నారు. 'నేటో' రాజ్యాలు కూడ ఫ్రాన్సును బలపరుస్తున్నవి.

అల్జీరియా ప్రజలు మొత్తంగా విమోచన ఫ్రంట్‌ను సమర్థిస్తున్నారని అయనన్నారు

అల్జీరియాలో సుమారు 15 లక్షల మంది ఫ్రెంచి ప్రజలు ఉన్నారు. వారిలో 80 శాతంవరకూ అల్జీరియా ప్రజలపట్ల సానుభూతిని చూపే వారున్నారు.

మొత్తం ఉత్తర ఆఫ్రికాకు ఒక ఫెడరేషన్‌ను నెలకొల్పడానికి విమోచన ఫ్రంటు అనుకూలంగా ఉన్నదని అయనన్నారు.

ప్రస్తుతం అల్జీరియన్లను ఫ్రెంచి సామ్రాజ్యవాదులు అనేక కష్టాలకు గురిచేయడం జరుగుతున్నదని అయనన్నారు. ఫ్రెంచి అధికారులు మానవులపై సాగిస్తున్న దురంతాల్ని ప్రపంచ ప్రజలు గమనించాలని అయన విజ్ఞప్తి చేశారు. అల్జీరియాలో ఏమి జరిగిందో బ్రిటన్, అమెరికాలుకూడ గమనించాలి. భారతదేశంలాంటి స్వాతంత్ర్యకాముక దేశాల ప్రజలు తమ సమరాన్ని బలపర్చాలన్నారు.

(ఎ. ఎన్. ఎస్.)

కడం ప్రాజెక్టుకు ఇలా అవుతుందని ఎవరూ ఊహించ లేదు

గండ్లుపడటంపై ముఖ్యమంత్రి అభిప్రాయం

హైద్రాబాద్, సెప్టెం 2

కడం ప్రాజెక్టుపరిస్థితి ఇలా అవుతుందని ఏ ఒక్కరూ ఊహించ లేదు ఇది గత సంవత్సరమే పూర్తి చేయబడినది. అదిలాబాద్ జిల్లాలో 60వేల ఎకరాల భూమికి నీటిసరఫరాకు ఇది ఉద్దేశింపబడినది అని ముఖ్యమంత్రి నేడు తెలిపారు. అధికవర్షాలవల్ల ఊహించనంతనీరు రావడమే ఈప్రాజెక్టుకు గండ్లు పడటానికి కారణమన్నారు,

ఎ.ఐ.సి.సి. సమావేశాలకై స్థలనిర్ణయం

పి. సి. సి. అధ్యక్షులు శ్రీ రంగారెడ్డిచే

హైద్రాబాద్, సెప్టెం 2

అక్టోబర్ 24 నుండి 26 వరకు హైద్రాబాద్ నగరంలో జరుగనున్న అఖిలభారత కాంగ్రెస్ కమిటీ సమావేశాలకై ఎగ్జిబిషన్ గ్రౌండ్ ప్రక్కన పది ఎకరాల స్థలం సెలక్టు చేయబడినది. ఇక్కడ పెండాల్ వేయబడగలదు. అవసర ఏర్పాట్లు చేయబడగలవు.

ఆహ్వానసంఘ చైర్మన్, ఎ. పి. సి. సి. అధ్యక్షులు పిడతల రంగారెడ్డి నేడు ఈస్థలాన్ని పరిశీలించి సెలక్టు చేశారు. ఇక్కడ 50 వేల ప్రేక్షకులు పట్టే పెండాల్ కట్టబడుతుంది. ఇందుకు తగు ప్లానును నవాబ్ జైన్ యార్ జంగ్ వేయగలరు ఈ సమావేశాల సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ సాధించిన ప్రగతిని ప్రదర్శించే ఒక ప్రదర్శన గూడా ఏర్పాటు చేయవలసినదిగా రాష్ట్రప్రభుత్వం కోరబడినది. ఆహ్వాన సంఘం ఈనెల 4 వ తేదీన సమావేశమై ఆర్థికవాలంటీర్ ప్రచారరథాలూ ఆహారం ఆరోగ్యం పరిశుభ్రత మున్నగు ఉపసంఘాల ఏర్పరచగలదు.

వర్కింగ్ జర్నలిస్టుల వేతనాల బిల్లు

రాజ్యసభలో సభ్యుల సమర్థన

కొత్తఢిల్లీ, సెప్టెంబర్ 2

వర్కింగ్ జర్నలిస్టుల వేతనాలనిర్ణయానికై ప్రవేశపెట్టబడిన అధికార బిల్లుకు నేడు రాజ్యసభలో మరింత సపోర్టు లభించినది.

ఈబిల్లు శివరావు (కాం), డాక్టర్ హెచ్. ఎన్. కుంజ్రూ (స్వతంత్ర) వ్యతిరేకించారు. అయితే వీరు వర్కింగ్ జర్నలిస్టుల వేతనాల నిర్ణయానికి తాము వ్యతిరేకులం కాదని ఇందుకు ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు. వర్కింగ్ జర్నలిస్టుల పరిస్థితులు బాగుపరచాల్సిన అవశ్యకత కలదన్నారు.

శ్రీ రోహిత్ (పి.ఎస్.పి.) వార్తా పత్రికల యజమానులు తమ పత్రికల ఆర్థిక స్థితికిసంబంధించిన సిన్నలెనసమాచారాన్ని ప్రభుత్వానికి అందించడములో సహకరించడంలేదని ఆరోపించారు. వీరి ప్రవర్తన ప్రభుత్వం సామరస్యంగా ఈసమస్య పరిష్కారానికి చేస్తున్న కృషికి అవరోధంగా ఉన్నదని జర్నలిస్టులకు తాత్కాలిక సహాయాన్ని ఇవ్వాలని చిన్న పత్రికల ప్రయోజనాలకు గుత్తవ్యాపారుల నుండి రక్షణ ఇవ్వాలని కోరారు.

బి శివరావు (కాం) వర్కింగ్ జర్నలిస్టులకు పరసమైన వేతనాల లభింపచేయడానికి ప్రభుత్వం పూనుకొనడం ఆశేపడేయగాదు. ముఖ్యంగా చిన్నపత్రికలందు పత్రికా రచయితల వేతనాలు నరిపోనంతగా ఉండటం వల్ల వారిజీవనపరిస్థితులు అసంతృప్తికరంగా ఉన్నాయి.

రెండో ప్రణాళికలో ఉద్యోగావకాశాలు

పెంచడానికై చిన్నతరహా పరిశ్రమల ప్రోత్సహించాలని మెహతాబ్

రాంచి, సెప్టెం 2

రెండవ ప్రణాళికా కాలంలో వివిధ పరిశ్రమలందు లభించే ఉద్యోగావకాశాలు ఈ కాలంలో పెరిగే వయోజనుల సంఖ్యకు ఉద్యోగాల కల్పించడంలో చాలినంతగా ఉండవని ప్లానింగు కమిషన్ అఖిలభారత ప్రాతిపదికపై సేకరించిన లెక్కలబట్టి తెలుస్తున్నది.

బిహార్ ముఖ్యమంత్రి హరేకృష్ణ మెహతాబ్ ఈ విషయాన్ని వెల్లడిచేస్తూ చిన్నతరహా పరిశ్రమలకు చేతివృత్తులకు ఎక్కువ ప్రోత్సాహాన్నివ్వాలన్నారు. వీరు నిన్న బిహార్ చిన్నతరహా పరిశ్రమలు చేతివృత్తులబోర్డు తొలిసమావేశానికి ప్రారంభోత్సవం చేశారు. ఈ ప్రణాళికా కాలంలో ఖాదీమరియు చిన్నతరహా పరిశ్రమలపైరు రి కోట్లు వ్యయపరచబడగలవని తొలిప్రణాళికలో వినికై రు. 50 లక్షలు మాత్రమే కేటాయింపబడి ఉండెనని అన్నారు.

సోవియట్ వైద్యవిజ్ఞాన శాస్త్రపరిషత్తు

వసతి గృహాలు సభ్యతా పోషక కేంద్రాలు

వైశ్యవిద్యార్థివసతిగృహవిద్యార్థి సమితి ప్రారంభోత్సవంలో ఉద్ఘాటన

హైదరాబాద్, సెప్టెంబర్ 2

వైశ్యవిద్యార్థి వసతిగృహ విద్యార్థిసమితి ప్రారంభోత్సవము విద్యార్థి సమితి అధ్యక్షులు శ్రీ యం. రాజయ్య ఆహ్వానోపన్యాసముతో ప్రారంభమైనది శ్రీయల్. వెంకట రత్నం (ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు హార్టికల్చరిస్టు) ప్రారంభోపన్యాసమిచ్చిరి. విద్యార్థి దశ చాలా ముఖ్యమైనదనియు మరియు వసతి గృహములు ప్రత్యేకముగా యొక విధమైన నాగరికతా సంస్థలనివారు పేర్కొనిరి. కళాశాలలు విద్యాబోధక కేంద్రములనియు మరియు వసతి గృహములు సభ్యతా పోషక కేంద్రములనిపేర్కొనుచు, అట్టి కేంద్రములలో ప్రతి విద్యార్థి తమ బాధ్యతను గుర్తెరిగి, విశాలమైన కృక్షధముతో సంచరించవలయునని వారు వక్కాణించిరి శాస్త్రము సత్యమును వ్యక్తపరచు సాధనమనీ శాస్త్రము వాస్తవికతను పేర్కొను ప్రధాన అంశమనీ ప్రతి వ్యక్తి శాస్త్రీయదృక్పథముతో కార్య నిర్వహణను తలపెట్టిన సంపూర్ణ సౌలభ్యము లభించుననీ విద్యార్థికి విజ్ఞాన వికాసము, పరిశ్రమ ముఖ్యమైన ఘట్టములు కాబట్టి ప్రతి విద్యార్థి యీ రెండు విషయములను అనుబంధంగా వికసింపజేసి ప్రయత్నించిన ప్రతి విషయమున సంపూర్ణ విజయము సంప్రాప్తించుననీ ఆయన ఉద్బోధించిరి. తదుపరి హాస్టలు అధ్యక్షులు శ్రీ కొత్తూరు నీత్యయ్యగుప్త విద్యార్థిదశ, జీవితసాధమునకు పునాదియనీ ప్రతి విద్యార్థి పట్టుదలతో తమ ఆశయమును నెరవేర్చుటకు ప్రయత్నించవలయుననీ పేర్కొనిరి.

శ్రీయల్. కృష్ణయ్య (విద్యార్థి సమితి కార్యదర్శి) కృతజ్ఞతాభివందనములచే సమావేశము ముగిసెను.

.....

శ్రీ ఢేబర్‌తో శ్రీ సంబూ్రదిపాద్ చర్చలు

సెప్టెంబరు 7 న

త్రివేంద్రం, సెప్టెం 2

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యు. ఎన్. ఢేబర్ రేపు (సెప్టెంబరు 3)నుండి కేరళలో పర్యటనప్రారంభిస్తున్నారు. ఈ పర్యటన పందర్భంగా శ్రీ ఢేబర్ 7 వ తేదీన త్రివేంద్రం చేరుతారు. అప్పుడు ముఖ్యమంత్రి శ్రీ సంబూ్రదిపాద్ ఆయనను కలిసి మాట్లాడదలిచినట్లు తెలుస్తున్నది.

అభిప్రాయము
(ఇంగ్లీషు అనువాదము)

శ్రీ హేంచందర్ సిల్,
(సివిల్ సర్జన్, ఖమ్మం)

డాక్టర్ లుఖ్మాన్ గారితో నేను చాలా తడవలు కలువటం జరిగింది. నా బంధువులు, మిత్రులు చాలామంది వారితో కంటి పరీక్ష చేయించుకొని అద్దాలు కొని యున్నారు. మరియు వారు ఇచ్చిన అద్దాల వల్ల మాకు చాలా లాభం కల్గినది. వీరుచేయు కంటిపరీక్ష విధానము చాలానమ్మకముతో కూడుకొని యున్నది మరియు వా అభిప్రాయములో వారు ఉన్నతస్థాయికి చెందిన కంటి పరీక్షకులు.

సం. గౌరవనీయులు,
డాక్టర్ హేంచందర్ సిల్
(సివిల్ సర్జన్, ఖమ్మం)

తామర ఎక్జిమా, గజ్జి, మొదలైన తదితర చర్మ వ్యాధులకు గత 20 ఏండ్ల నుండి ప్రఖ్యాతి గాంచిన అమోఘమైన చికిత్స. తయారు చేసినది.

జోన్ కెమికల్ కంపెని
88 సి. న్యూ ప్రభాదేవిరోడ్,
బొంబాయి-18

విళంబి సం॥ నిజభాద్రపద బ॥ పంచమి
ఉ॥ 10-39 తర్వాత రా. 2-22
ఉ. 9-51 నుండి 11-39 వరకు
రా. 1-11 మొ 2-59 వరకు
(శాలివాహన శకము: 12-6-1880)
1958 సెప్టెంబరు 3 బుధవారము

సర్వోదయ పాత్ర

సర్వోద్వయపాత్రఅనగా యేమి? ఆ పాత్రలో కేవలం గుప్పెడు గింజలు వేసిన యేమగును? ---- అని కొందరడుగుతున్నారు. మనము యాచకులకు భిక్షపెడుతూనే యున్నాము. పక్షులకుగింజలు వేస్తూనే యున్నాము. కాని యింటింటా యీ సర్వోదయ పాత్రను ఉంచడంలోగల ఉద్దేశ్యం యేమిటంటే కేవలం ధాన్యం వసూలు చేయడంగాదు; ప్రతియింటిని "సర్వోద్వయ పాత్ర" అంటే యోగ్యతగలదిగ చేయడమే!

—వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1958 సెప్టెంబర్ 3

బుధవారము

మలేరియా నిర్మూలన

మన దేశములో ప్రతి సంవత్సరము లక్షల ప్రజలను బాధించుచున్న వ్యాధులలో మలేరియా ఒకటి. కొన్నిప్రాంతాలు ప్రత్యేకముగా యీ మలేరియావ్యాధికి ఆట పట్టులై యున్నవి. నిరంతరము మలేరియా రోగగ్రస్తులై అసార కష్ట నష్టములకు గురియగుచున్న ప్రజానీకము యీ ప్రాంతాలలో కనుపించుచుండును. ఈ ప్రాంతాలకు వెళ్ళినచో సురక్షితముగానుండుట సాధ్యముకాజాలదని ప్రభుత్వోద్యోగులు మొదలైన వారు భయపడుచుందురు. మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో యిటువంటి ప్రాంతాలు కలవు.

మలేరియా వ్యాధి నిర్మూలించుట అసాధ్యమైన పని యేమి యునుకాదు. శ్రద్ధగా పనిజేసి తగిన యేర్పాటులు గావించినచో మలేరియా నిరోధము చేయుటకు మంచి అవకాశము కలదు. బిరోజా దేశాలలో కొన్నింటియందు పూర్వకాలమున యీ వ్యాధి మనదేశములో వలెనే ప్రబలముగా వ్యాపించి యుండెడిది. కాని యీ నాడు ఆదేశాలలోఇంచుమించుగా యీ వ్యాధి పూర్తినివారణ, నిరోధము జరిగినదని చెప్పవచ్చును. ప్లేగు, కలరా మొదలైన వ్యాధులుకూడ ఇదే శ్రేణిలో చేరినవని చెప్పవలసి యుండును. విదేశాలలో యీ వ్యాధుల నివారణ చాలమట్టుకు జరిగినదని చెప్పవచ్చును. మన దేశములో మలేరియాతో పాటు ప్లేగు, కలరా మొదలైన వ్యాధులు ప్రతి సంవత్సరము ప్రబలముగా వ్యాపించుచున్నవి. వీని నివారణకుఆరోగ్యశాఖలు, వైద్యశాఖలు తగిన శ్రద్ధవహించ వలసి యుండును. ఈ సంవత్సరము తెలంగాణములో నల్లగొండ, వరంగల్ మొదలైన జిల్లాలయందు కలరావ్యాధి విజృంభించి చాలనష్టము కలిగించినది. ప్రభుత్వ ఆరోగ్యశాఖనుండి సకాలములో సరియైన సహాయములభించలేదను పిర్యాదులు మాకు అధికసంఖ్యలో వచ్చినవి. మొత్తముమీద మలేరియా, కలరా, ప్లేగు మొదలైనవ్యాధులు విజృంభించకముందే, వాని పూర్తి నివారణకొరకు గట్టి యేర్పాటులను గావించ వలసిన ఆవశ్యకత ప్రభుత్వ ఆరోగ్యశాఖ మీద కలదు.

రెండు రోజులక్రింద పత్రికలలో ప్రకటితమైనవార్త ప్రకారము మనదేశములో మలేరియా వ్యాధి నిర్మూలనకొరకు అమెరికానుండి రెండుకోట్ల పదిలక్షల రూపాయల సహాయము చేయుటకు ఒడంబడిక జరిగినదని తెలియుచున్నది. 1952 సంవత్సరమునుండి అనగా ఆరు సంవత్సరాలనుండి మలేరియా నివారణకు అమెరికానుండి మనకు తగినంత సహాయము లభించుచున్నది. ఈ సహాయము మలేరియా వ్యాధివచ్చిన తరువాత నివారించు విధానాల కొరకు మాత్రమే కాక, మలేరియా వ్యాధి రాకుండునట్లుగా నిరోధించుటకుకూడ ఉద్దేశింపబడినది ఇందువలన సుమారు ఎనిమిది కోట్లమందికి మలేరియా వ్యాధి నిరోధము జరుగు అవకాశము కలదని చెప్పబడుచున్నది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఇందువలన తగినంత సహాయము పొందుటకొరకు ప్రయత్నము గావించ వలసి యున్నది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో మలేరియావ్యాధి సంపూర్ణ నివారణకు మరియు నిరోధమునకు గట్టి యేర్పాటులు గావించవలసిన ఆవశ్యకత యెంతయో కలదు.

ఇండో-పాక్ సంబంధాలు బాగుపడని కారణం

రాజ్యసభలో ప్రస్తావన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 2

ప్రధాని నెహ్రూనేడు రాజ్యసభలో ఒక ప్రశ్నకు జవాబిస్తూ భారత దేశ విదేశాంగ విధానంలోని మూల విధానాన్ని పాకిస్తాన్ ప్రభుత్వం హర్షించని కారణంగా ఉభయదేశాల మధ్య ఒప్పందం కుదరడం కష్టమవుతున్నదన్నారు.

పాకిస్తాన్‌కు అమెరికా మిలటరీ సహాయంతోబాటు, పాకిస్తాన్ సివిల్ ఉద్యోగులు వైఖరికూడాఉభయదేశాల మైత్రీ సంబంధాలకు అవరోధంగా ఉన్నదా అని ఒక సభ్యుడు ప్రశ్నించాడు. పాకిస్తాన్ మాజీహైకమీషనర్ ఈవైఖరిని వెలిబుచ్చారని ఆసభ్యుడు పేర్కొన్నారు.

మాజీహైకమీషనర్ ఏమన్నదీ తనకు తెలియదనీ, అయితే అతడు హైకమీషనర్‌గా ఉండగా అలాఅనలేదనీ నెహ్రూఅన్నారు.

రాజమండ్రి పరిస్థితి ఆందోళన కరం

గోదావరి వరద మట్టం ప్రమాదస్థాయిని చేరుతున్నందున రక్షణచర్యలు తీసుకోబడుతున్నాయని ముఖ్యమంత్రి వివరణ

హైదరాబాదు, సెప్టెంబర్ 2

గోదావరి వరదనీటిమట్టం, అతివేగంగా పెరిగిపోతున్నందున రాజమండ్రి, ధవళేశ్వరం మున్నగు ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేరవేసే ప్రయత్నాలపట్ల ప్రభుత్వం చాల శ్రద్ధాళువై పనిచేస్తున్నదని నేడు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి తెలియబరిచారు.

1953లో రాజమండ్రి వరదతాకిడికి తగిలినప్పటి గోదావరి వరదమట్టం 20 అడుగులు. ఈ ఉదయం గోదావరి మట్టం పదిహేడు అడుగులు దాటింది.

రాజమండ్రి వద్ద గోదావరి నీటి మట్టం గంటకు అంగుళం చొప్పున పెరుగుతున్నదనీ ప్రభుత్వానికి పరిస్థితిని వివరిస్తూ గంటగంటకు వార్తలు అందుతున్నాయనీ శ్రీ సంజీవరెడ్డి విలేఖరులతో అన్నారు.

శ్రీ సంజీవరెడ్డి కదం ప్రాజెక్టుకు పడిన గండ్లను అక్కడ వరద వల్ల నష్టపోయిన ప్రాంతాలను పరిశీలించి నేడు నగరానికి వచ్చారు.

గోదావరి వరదమట్టాన్ని గూర్చి ప్రస్తావించి ఆయన ధవళేశ్వరం వద్ద యీ మట్టం గంటకు మూడంగుళాలు పెరుగుతున్నట్లు తెలిసిందన్నారు. నదికీ, వరదకట్టకూ మధ్య ఉన్న దుమ్మగూడెం, పోలవరం గ్రామాలు ప్రమాదస్థితిలో ఉన్నందున అక్కడి ప్రజల్ని సురక్షిత ప్రాంతాలకు చేర్చడానికి యేర్పాట్లుజరిగాయి.

నదీతీర పొడుగునా పి-డబ్ల్యు. డి. పోలీసు ఉద్యోగుల్ని కావలాకు తన శక్తి ప్రభుత్వం యేర్పాటు చేసింది.

నేడు రాష్ట్ర మంత్రివర్గం వరద ప్రమాదాన్ని గురించి చర్చలు జరిపింది తరువాత ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి విలేఖరులతోమాట్లాడుతూ రాజమండ్రి పరిస్థితి ఆందోళన కరంగానే ఉన్నప్పటికీ ఇంకా ప్రమాదమేమీ సంభవించలేదని తెలిపారు. వరదనీరు తగ్గిపోతుందనే ఆయన ఆశించారు.

గోదావరి ఉపనది శబరిలో పొంగు వల్లనే గోదావరి ఇంత పరుపళ్ళు త్రొక్కుతున్నదనీ, ఏమయినా శబరి వరద కొంతతీస్తున్నట్లు వార్తలు వస్తున్నాయనీ ఆయనఅన్నారు.

30 లక్షలవరకు కదం ప్రాజెక్టుకు నష్టం

కదం ప్రాజెక్టుకు ఆదివారంవాడు పడిన గండ్లవల్ల కలిగిన నష్టం 25 నుండి 30 లక్షలవరకు ఉండవచ్చునని కూడా ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నేడు తెలిపారు. ఎంతోపెద్ద వరదవస్తే ఉంటుందనుకున్నంత నీటి పారుదలకు మూడురెట్లు అంటే 5-75 లక్షల క్యూసెక్కుల నీరుపారి ఉన్నందున యీ పారుదల దృష్ట్యా కదం ప్రాజెక్టును పునర్నిర్మించాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఆదిలాబాదు ప్రాంతంలో ఒక్కరోజులో 17 అంగుళాలవర్షం కురిసి నందువల్లనే కదం ప్రాజెక్టుకు గండ్లుపడడం సంభవించిందని ఆయనచెప్పారు ప్రాజెక్టుపక్కనే ఉన్న మూడుగ్రామాలు కొట్టుకుపోవడవల్లప్రాణనష్టంగానిపశునష్టంగానీ ఏమీ సంభవించలేదనీ యీ వరద పీడితులకు గృహనిర్మాణ వస్తువులు ప్రదేశం ఇప్పింపబడుతుందనీ ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పీడితులకు ఉచితభోజన సౌకర్యాలు కల్పింపబడ్డాయి.

కందప్రాజెక్టు పట్టర్లు, ప్రాజెక్టు క్రింది కాలువలు ఏమీ దెబ్బతినలేదనీ ప్రాజెక్టుక్రిందఉన్న10000 ఎకరాల్లోని పంటకుకూడా దెబ్బతగుల లేదనీ శ్రీ సంజీవరెడ్డి వివరించారు.

వరదముంపు పాలయిన ప్రాంతాలలోని పంటను కాపాడేందుకు పంపులద్వారా నీటిని కాలువలలోకి, పంటబోదెలలోకి తీసివేయాలని ఇంజనీర్లు ఆలోచిస్తున్నారని ముఖ్యమంత్రి తెలిపారు

మంథెన నుండి వచ్చిన రిపెన్యూ మంత్రి శ్రీ కళా వెంకట్రావుఅక్కడ గోదావరివరదకు 200 ఇండ్లు కొట్టుకుపోయినట్లు తెలిపారు అక్కడకూడా అధికారులు తగుసహాయతా చర్యలు గైకొంటున్నారని ఆయనన్నారు.

—....

ఏ దేశంతోనూ యుద్ధానికి దిగడం పాక్ విధానంకాదు

పాక్ జాతీయ అసెంబ్లీలో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రకటన

కరాచీ, సెప్టెం 2

పాకిస్తాన్ పార్లమెంటరీ వ్యవహారాల కేంద్ర మంత్రి సర్దార్ అమీర్ అజంఖాన్ నిన్న పాక్ నేషనల్ అసెంబ్లీలో ప్రసంగిస్తూ వివాదాల పరిష్కారానికిగాను ఏ దేశంతోనైనా సరే యుద్ధానికి దిగడం పాకిస్తాన్ విధానం కాదన్నాడు.

కాశ్మీర్ సమస్యపై ఇండియాతో పాకిస్తాన్ యుద్ధానికి తలపడదని యీ మధ్య పాకిస్తాన్ ప్రధాని అన్నారట నిజమేనా అని ఒక సభ్యుడు ప్రశ్నించగా అజంఖాన్ యీ జవాబిచ్చాడు

ఈ జవాబు నిన్న ముస్లింలీగ్ సభ్యులు కొంత గల్లంతుకుదిగి అనేక అనుబంధ ప్రశ్నలు వేశారు. ఒకరు ప్రధాని నూన్ యీ ప్రశ్నకు జవాబివ్వాలని పట్టుబట్టాడు.

బుధవారంనాడు జాతీయ అసెంబ్లీలో విదేశాంగ విధానంపై చర్చజరుగుతుంది కాబట్టి అప్పుడు కాశ్మీర్ సమస్యను గురించి ప్రధాని నూన్ వివరిస్తాడని అజంఖాన్ తెలిపాడు.

సరిహద్దు వివాదాలపైకరాచీ చర్చలు విఫలమైనట్లే

పాకిస్తాన్ నేషనల్ అసెంబ్లీలో ప్రధాని ఫిరోజ్‌ఖాన్‌నూన్ ప్రకటన

కరాచీ, సెప్టెంబరు 2

ఇండో-పాకిస్తాన్ సరిహద్దు వివాదాలనుగురించికార్యదర్శులస్థాయిలో కరాచీలో జరుగుతున్న సంప్రదింపులు పూర్తిగా విఫలమైనట్లేనని పాకిస్తాన్ ప్రధాని మాలిక్ ఫిరోజుఖాన్ నూన్ నిన్న నేషనల్ అసెంబ్లీలో ప్రకటించాడు.

ముస్లింలీగ్ సభ్యుడు మియాముంతాజ్ దౌలతానా, చౌధరీ గులాం అబ్బాస్ అరెస్టునుగురించి ఒక విరామ తీర్మానం తేగా దానికి జవాబునిస్తూ మాలిక్ ఫిరోజ్‌ఖాన్‌నూన్ సరిహద్దు సమస్యలను గురించి ప్రధాని నెహ్రూతో చర్చించడానికి వచ్చే వారంలో తాను ఢిల్లీ పోతున్నందున ఎక్కువగా వ్యాఖ్యానించబోనన్నాడు వాతావరణాన్ని చెడగొట్టకం నాఅభిమతం కాదుగాని కార్యదర్శుల స్థాయిలో జరిగిన సంప్రదింపులు విఫలమైనట్లేనని ఆతడు పేర్కొన్నాడు.

రహస్యంగా అన్ని విషయాలూ స్వేచ్ఛగా చర్చించడానికి వీలైనప్పుడు తాను కాశ్మీర్ సమస్యపై అఖిలపక్ష సమావేశం ఏర్పరుస్తానని కూడా నూన్ అన్నాడు.

గాంధీ మెడికల్ కాలేజీ కొత్త భవనానికి ఆగస్టు 31వ తేదీన బషీర్‌బాగ్‌లో ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రారంభోత్సవం చేసినప్పటి చిత్రం.

ఆహార ధాన్యాల ధరలు పెరగవలసిన కారణాలు లేవు

ఢాకాలో ఫిజో హాయిగానే జీవిస్తున్నాడట

రాజ్యసభలో నెహ్రూ ప్రస్తావన

న్యూఢిల్లీ, సెప్టెం 2

ఇండియాకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని సాగించేందుకు నాగా నాయకుడు ఫిజోకు పాకిస్తాన్ నుండి సాయమేమైనా లభిస్తున్నదా అని నేడు రాజ్యసభలో శ్రీ మహేశ్వర నాయక్ ప్రశ్నించగా ప్రధాని నెహ్రూ ఫిజో ప్రస్తుతం ఢాకాలో ఉన్నాడన్న విషయం మినహా తమకేమీ తెలియదన్నారు.

ఫిజో పాకిస్తాన్ ప్రభుత్వ ఖైదీగా ఉన్నాడా లేక అక్కడ శరణాగతి పొందాడా అని నవాబ్ సింగ్ చౌహాన్ అడిగారు. దానికి జవాబిస్తూ నెహ్రూ ఫిజో స్వయంగానే ఢాకా వెళ్ళాడనీ అక్కడాతడు హాయిగానే జీవిస్తున్నాడని చెప్పారు.

ప్రధాని నూన్ యీ ప్రశ్నకు జవాబివ్వాలని పట్టుబట్టాడు.

బుధవారంనాడు జాతీయ అసెంబ్లీలో విదేశాంగ విధానంపై చర్చజరుగుతుంది కాబట్టి అప్పుడు కాశ్మీర్ సమస్యను గురించి ప్రధాని నూన్ వివరిస్తాడని అజంఖాన్ తెలిపాడు.

కృత్రిమ కాటుకాన్ని అన్ని పార్టీల వారూ సహకరించి ఎదుర్కోవాలని ప్రధాని నెహ్రూ వివరణ

"ప్రజల కవసరమైనంత ధాన్యం దేశంలో ఉంది"

న్యూఢిల్లీ, సెప్టెం 2

దేశంలో ఆహార సమస్యను జాతీయ సమస్యగా చేపట్టి ప్రతిరాజకీయ పార్టీ దాని పరిష్కారానికి సహకార పూర్వకంగా కృషిచేయాలనీ ఆహార సమస్య ఏదో ఒక పార్టీ సమస్య కాదనీ నిన్న భారత ప్రధాని శ్రీ నెహ్రూ కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ప్రసంగిస్తూ విజ్ఞప్తి చేశారు.

దేశంలోని కొన్ని రాజకీయ పక్షాలు ఆహార సమస్యను ఏదో ఒక పార్టీకి చెందిన సమస్యగా భావించి పరిస్థితిని మరింత విషమింప జేయగల సూచనలు అనేకం చేస్తున్నందుకు ప్రధాని నెహ్రూ విచారం వెల్లడించారు. ఈ సమస్యపై అన్ని పార్టీల మధ్య సహకారం లభించాలని ఆశిస్తున్నానని నెహ్రూ అన్నారు.

అధిక ధరలు

అనేక రాష్ట్రాల్లో ముఖ్యంగా యు. పిలో ధాన్యాలధరలు పెరిగిపోయిన విషయమాయన ప్రస్తావించి యీ పెరుగుదలకు హేతువు లేదన్నారు. ఎన్ని వరదలు, కాటక పరిస్థితులు ఏర్పడినప్పటికీ దేశంలో ప్రజలందరికీ చాలినంత ఆహార ధాన్యాలు ఉన్నాయనీ కాని యీ ఆహార ధాన్యాల విషయంలో దుబారామాత్రం జరుగరాదనీ నెహ్రూ అన్నారు దేశంలో ఎన్నోలక్షల సరసధరలదుకాణాల్ని ప్రభుత్వంతెరిచింది. కాగా అధిక ధరలు పడిపోవాలి. కాని అలా జరుగక దేశంలో కొరత ఏర్పడిందన్న అపప్రథపుట్టి ప్రజల మనస్సుల్లో భీతావహం ఏర్పడి తత్ఫలితంగా ధరలు పెరుగడం జరుగుతున్నది. ఈ పరిస్థితిని అరికట్టాలి అని శ్రీ నెహ్రూ ఉద్బోధించారు.

కాంగ్రెసు కార్యకర్తలు మండల కమిటీలద్వారా స్థానిక వర్తకుల్ని ప్రజల్ని కలిసి పరిస్థితి వివరించి చెప్పి దేశంలో ధాన్యాల ధరలు తగ్గేట్లు కృషిచేయాలనీ యిదే కృషి నిమిత్తం పార్లమెంటు సభ్యులు తమతమ నియోజక వర్గాల్లో పర్యటించాలనీ ప్రధాని నెహ్రూ కోరారు.

ప్రధాని నెహ్రూ యీ కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ప్రసంగిస్తుండగానే పార్లమెంటు భవనం బయట పి.ఎస్.పి కార్యకర్తలు ప్రదర్శనలు జరిపారు. "ఆహారమైనా సప్లయి చేయండి లేదా పదవులైనా వదలి పెట్టండి" అని వారు నినాదాలు చేశారు. ఢిల్లీలో అధికంగా కౌకధరలదుకాణాల్ని తెరువాలని వీరు కోరారు. ఈ ప్రదర్శనల సమావేశములో శ్రీ అశోక మెహతా, శ్రీ నాథ్ పాయ్ (ఎం. పి లు) ప్రసంగించారు.

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ నిన్న సమావేశమై ఆహార పరిస్థితిని చర్చించినప్పుడు పలువురు సభ్యులు యీ తీవ్ర పరిస్థితి కృత్రిమంగా కల్పింపబడినదేనని జాగ్రత్తచర్యలు తీసుకుంటే త్వరలోనే పరిష్కరింపబడవచ్చునని సూచించారు.

ఎవరూ ఆహార మంత్రి శ్రీ ఎ. పి. జైన్ రాజీనామాకు చెందిన వదంతులను యీ చర్చలో ప్రస్తావించలేదు గాని ఒకరుమాత్రం ఆహార సమస్యను ఎదుర్కోడానికి తగిన ఉత్సాహం శక్తి సామర్థ్యాలూ ప్రజల్లో కల్పించగలవాడే ఆహార మంత్రిగా ఉంటాడని పేర్కొన్నారు.

ఈ సమావేశానికి, గతవారం జరిగిన సమావేశానికి ఆహార మంత్రి శ్రీ జైన్ హాజరయ్యారేగాని చర్చల్లో పాల్గొనలేదు. (యు పి ఐ.)

తూర్పు ఆసియాలో అణు యుద్ధం?

క్విమోయ్‌ని ఆక్రమించుకోవాలనే చైనా సంకల్పం ఫలితంగా సంభవించే ప్రమాదం

లండన్, సెప్టెం 2

మార్షల్ చాంకైషేక్ అధీనంలోగల క్విమోయ్ తదితర చైనాతీర దీవుల్ని ఆక్రమించుకోవాలని కమ్యూనిస్టు చైనా ప్రయత్నిస్తుండటం అగ్రరాజ్యాల మధ్య సంబంధాలలో మార్పులు రావడానికి రోహదం చేయవచ్చునని తెలుస్తున్నది.

ఫార్మోజాను రక్షించ నిశ్చయించుకొన్న అమెరికాకు, చైనాను బలవరిచేరప్యాకుమధ్య సమరం ప్రారంభం కావచ్చునని, తూర్పు ఆసియాలోఅణు యుద్ధం జరగవచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు.

.....

శ్రీఎన్.జి.రంగా

పబ్లిక్ అకౌంట్స్‌కమిటీ అధ్యక్షుడుగా నియమించబడే సూచన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 2

లోక్‌సభ కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఎన్.జి. రంగా, శ్రీ టి.ఎన్.సింగ్ స్థానే పబ్లిక్ అకౌంట్సు కమిటీఅధ్యక్షుడుగా నియమించబడతారని తెలుస్తున్నది. శ్రీ టి. ఎన్ సింగ్ ప్లానింగ్ కమీషన్ సభ్యుడుగా నియమించబడినారు

పబ్లిక్ అకౌంట్సు కమిటీఅధ్యక్షుని నియమించే హక్కు స్పీకర్‌కు ఉంటుంది. శ్రీ టి ఎన్.సింగ్ అసలు నేడే ప్లానింగ్ కమీషన్‌సభ్యుడుగా పదవిని స్వీకరించవలసి ఉంది. కాని వారం రోజులవరకూ ఆయన వాయిదాచేసుకొన్నారు.

ద్వితీయ ప్రణాళిక ఎదుర్కొనే యిబ్బందులు

స్టాక్ ఎక్స్ఛేంజి సమావేశంలో శ్రీ బరోడియా వివరణ

హైదరాబాద్, సెప్టెం 2

హైద్రాబాద్ స్టాక్ ఎక్స్ఛేంజి మాజీ కార్యదర్శి శ్రీ బరోడియా నేడు హైద్రాబాద్ స్టాక్ ఎక్స్ఛేంజి సమావేశంలో ప్రసంగిస్తూ ద్వితీయ ప్రణాళిక యిబ్బందికర పరిస్థితులలో పడిందనీ, ప్రణాళికకు దేశంలోగల సంపద, విదేశీ మారకం విపత్తులు ముఖ్యంగా ఎదురౌతాయనీ అన్నారు. "వాస్తవిక దృష్టి, విశ్వాసం, ధైర్యాలతో పరిస్థితిని ఎదుర్కోవలసి ఉంది. ఈ సందర్భంలో ప్రభుత్వ రంగం, ప్రయివేటు రంగం మధ్య వివాదాలు అవాంఛనీయం" అని ఆయనన్నారు.

స్టాక్ ఎక్స్ఛేంజి అధ్యక్షుడు శ్రీ కపూర్‌చంద్ శ్రీ మాల్ ఆయనను ఆహ్వానించారు.

ఆర్థిక వ్యవస్థను పటిష్టంచేసి ప్రజాస్వామ్యాన్ని గట్టిపరచడానికి ప్రభుత్వానికీ, ప్రజలకూమధ్య ఐక్యత ఉండాలని ఆయనన్నారు. ఈ రంగంలో రాజకీయ పక్షాలన్నీ కలసి పనిచేసి ఆరోగ్యకరమైన వాతావరణాన్ని సృష్టించాలని ఆయనన్నారు.

ఆరోగ్యకరమైన, సమర్థవంతమైన స్టాక్ ఎక్స్ఛేంజి చాల ముఖ్యమనీ అది దేశ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధిపరచడంలో రోహదం చేయుననీ ఆయనన్నారు.

నాగార్జునసాగర్ ప్రాజక్టు పనివారికి సౌకర్యాలు

ఛీఫ్ ఇంజనీర్‌తో ఒప్పందం కుదిరినందున నిరాహారదీక్ష విరమణ

హైద్రాబాద్, సెప్టెం 2

నాగార్జునసాగర్ డాం ఛీఫ్ ఇంజనీర్‌తో పరిపూర్ణ ఒప్పందం కుదిరిన కారణంగా నిన్నటినుండి నిరాహారదీక్షను పూనుకోవలసిన్న ప్రాజక్టు పనివారలసంఘ ప్రధాన కార్యకర్త శ్రీ బి. వెంకటరెడ్డి తన సంకల్పాన్ని విరమించుకొన్నారు.

"గాయపడిన వారినీ, రోగుల్నీఆసుపత్రికి చేరవేయడానికి ఒక వైద్యశకటం వినియోగించబడుతుంది. ప్రొమోషన్ల విషయాన్ని ఒక కమిటీ పరిశీలిస్తుంది ముంపుకి పీటల నిర్మూలన కృషి చేపట్టబడుతుంది. రిక్రూటు చేయబడిన వారికి ప్రయోజనాలు కల్పించబడుతాయి." అని ఆ ఒప్పందంలోని ముఖ్యాంశాల్ని వివరిస్తూ ఐ-ఎన్-టి-యు సికి అనుబంధించబడిన పనివారల సంఘం ఒక ప్రకటనలో పేర్కొన్నది.

వేతనాల స్కేల్సుకుకూడ సంబంధించిన ఈ ఒప్పందం పూర్తిగా అమలు జరపబడితే పనివారల పరిస్థితులుచాల వరకూ బాగుపడగలవని శ్రీ వెంకటరెడ్డి పేర్కొన్నారు.

లండన్‌పద్ద ఇండ్లపై కూలిన విమానం

కనీసం ఆరుగురు మరణించారని అంచనా

లండన్, సెప్టెం 2

ఈ ఉదయం లండన్ సమీపానగల సాదాల్ వద్ద కొన్ని ఇండ్లమీదపడి ఒక విమానం ప్రమాదంలో ముక్కలు ముక్కలైంది.

లండన్ విమానాశ్రయానికి కొద్ది దూరంలో జరిగిన యీ ప్రమాదంలో ముగ్గురు చనిపోయారు. ఈ విమానం పడిపోయినందున ఐదు ఇండ్లు కూలిపోయాయి. ఈ ఇండ్లలోఉన్న మరో ముగ్గురుకూడా చనిపోయారని అనుమానించబడుతున్నది.

మంచుదట్టంగా క్రమ్మినందున యీ ప్రమాదం సంభవించింది.

రేడియో

హైదరాబాద్

405.4 మీ (740 కిలోసై)

గురువారం సెప్టెంబర్ 4

హైదరాబాదు ఎ.

ఉ॥ 6-50 సుప్రభాత్ (భ), కార్యక్రమ వివరణ 7-00 తె-వా, 7-15 హైదరాబాదు ఎ వలె 7-45 రాష్ట్ర నిర్మాత వారోత్సవ ప్రసంగము (హిందీ) వైజ్‌నాథ్ చతుర్వేది 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత పాఠము 8-45 ప్రాంతీయ సుగమ్‌సంగీత్ (ఎ. 8-) 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 రాగధార (భ), 1-00 మహిళామండలి 1-30 లయవిన్యాసం 1-50 తె-వా, 2-00 హైదరాబాద్ బి వలె 2-10ఉ-వా, 2-20 ఉన్నత పాఠశాలవిద్యార్థులకు విద్యార్థుల చర్చ సమావేశము: 'స్త్రీకి గృహమే సముచిత స్థానము; చర్చ, 2-50 విరామ సంగీతము (భ) 3-00 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు 3-30 విరామసంగీతము (భ), 3-45 పాఠశాలలకు (ఉర్దూ) 4-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామసీమ 7-00 తె-వా, 7-15 జాతీయోద్యమ భీష్ముడు నారోజీ ప్రసంగము 7-30 తెలుగు కవుల కావ్యమార్గాలు: తిక్కన రసమార్గము ప్రసంగము పాటి బండ మాధవశర్మ 7-45 మజాసువలె 8-30 రేడియో న్యూస్‌రీల్ 8-40 ఢిల్లీనుండిరిలే 8-55 విరామసంగీతము (భ), 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 పర్వత నేని వీరయ్య చౌదరి 10-00 హిందూస్థానీ వాద్యసంగీతము 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

హైదరాబాదు- బి.

42.02 మీ (7140 కిలోసై)

ఉ॥ 6-50 హైదరాబాదు ఎ వలె 7-15 పర్వతనేని వీరయ్య చౌదరి 8-00 హైదరాబాదు ఎ వలె 8-15 వయొలిన్ నిలయ విద్వాంసుడు 8-30 హైదరాబాదు ఎ వలె 9-00 ప్రసార సమాప్తి

30.88 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాదు ఎ వలె 2-00 వేణువు, సితార్: నిలయ విద్వాంసులు 2-20 హైదరాబాదు ఎ వలె 3-45 ప్రాదేశిక్‌సంగీత్ (ఎ 8) 4-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.14 మీ (4988 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాదు ఎ వలె 9-15 వీణ, వయొలిన్; నిలయవిద్వాంసులు 9-30 హైదరాబాదు ఎ వలె 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీటర్లు (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం. 6-35 ప్రసార తరంగిణి. 6-40 భక్తిరంజని: అన్నమాచార్య కీర్తనలు: నిలయ విద్వాంసులు 7-00 తె-వా, 7-15 (హైదరాబాదు నుండి రిలే) 7-45 సంగీత శిక్షణ 8-00 అం-వా, 8-15 హిం-వా 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 1-00 మహిళా మండలి (మద్రాసునుండిరిలే) 1-30 శాస్త్రీయ సంగీతము (భ), డి. కె. పట్టమ్మాళ్ 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 వయొలిన్ నిలయ విద్వాంసుడు 2-30 (హైదరాబాదు నుండి రిలే) 2-50 వయొలిన్: నిలయ విద్వాంసుడు 3-00 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు ప్రపంచ ప్రఖ్యాత పురుషులు: నెపోలియన్ ప్రసంగము సంస్కృత పాఠము 3-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమం విశేషాలేమిటి? సంప్రదాయ కీర్తన వ్యవసాయగోష్ఠి వార్తావాహిని ప్రశ్నోత్తరాలు- పశుపోషణ విషయమున శ్రోతల ఉత్తరాలకు జవాబులు ప్రకటనలు, ధరలు, వాతావరణము, 7-00 తె-వా, 7-15 జాతీయోద్యమ భీష్ముడు నారోజీ ప్రసంగము చిట్టాబాలకృష్ణశాస్త్రి 7-30 [హైదరాబాదు నుండి రిలే], 7-45 [మద్రాస్ నుండి రిలే], 8-30 రేడియో న్యూస్‌రీల్ 8-40 ఢిల్లీ నుండి రిలే, 8-55 విరామ సంగీతము [భ], 9-00 అం-వా, 9-15 సుగమ్‌సంగీత్: జి. బాబురావు 9-30 ప్రకటింప బడును 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

—...

బీదలకు ఉచితంగా వైద్యచికిత్స

హైదరాబాద్, సెప్టెం 2

చార్‌కమాన్‌లోగల ఆగర్వాల్ క్లినిక్‌లో బీదలకు ఉచితంగా వైద్య చికిత్స జరుగుతున్నది.

బాకీవసూళ్ళు వాయిదా వేయాలి

మధిర తాలూకా రైతుల అభ్యర్థన

మధిర, సెప్టెం 2

మధిర తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ దుగ్గినేని వెంకయ్యచౌదరి ఇలా వ్రాస్తున్నారు:

"మధిర తాలూకాలో ఈ సంవత్సరము తొలకరి ఒకనెల ఆలస్యముగా అయినది. తొలకరి అయినది మొదలు యిప్పటివరకు ఏ పూటో ఒక పూట వర్షము కురియుచునేయున్నది. దుక్కులు కూడా సరిగా సాగుటలేదు. పంటల మేతకు కూడా బాధపడుచున్న గ్రామ ప్రజానీకపు దుస్థితికి మూలిగే నక్కపై తాటికాయపడ్డ చందమున ప్రభుత్వమువారు లోగా చెల్లించవలసిన బకాయిల వసూలుకు నోటీసు జారీచేసినారు. చేతికి వచ్చిన పునాసపంట పెసర అధిక వర్షమువల్ల దెబ్బతిన్నది. పునాసపంట దెబ్బతినుట వలన బకాయి వసూళ్ళు రబీ కిస్తీ వరకు ఆపుచేయాలని ప్రభుత్వాన్ని కోరుచున్నాము. ఎండ్రిన్ అనేమందు వాడుటవలన బాగా పనిచేసినట్లుగా తెలియుచున్నది కాని మధిరలో వ్యవసాయశాఖవారు దగ్గరఉన్న మందు చల్లేవంపులు ఎక్కువగా ఉండేటట్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుచున్నాము.

అధిక వర్షమువలన గ్రామాలలో దోమకాటు అధికముగా ఉన్నది. దోమకాటువలన గ్రామాలలో విపరీతముగాజబ్బులువచ్చుచున్నవి. కాబట్టి ప్రభుత్వము వారు గ్రామాలకు డి.డి.టి. మందును అందజేయవలెనని కోరుచున్నాము."

డా॥ ఖాన్ సాహెబ్‌కు పాక్ నేషనల్ అసెంబ్లీ జోహార్లు

కరాచీ, సెప్టెం 2

నిన్న పాకిస్తాన్ జాతీయ అసెంబ్లీ సమావేశం ప్రారంభమైనప్పుడు అన్ని రాజకీయపక్షాల నాయకులూ డా॥ ఖాన్ సాహెబ్ మృతికి సంతాపం వెల్లడించి జోహార్లర్పించారు. ఉపన్యాసాల తదుపరి సభవారు రెండు నిముషాలు మౌనప్రార్థనలు జరిపారు.

గుబ్బా బుచ్చయ్యగారి

వెంకటేశం కమీషన్ ఏజంటు

టెలిఫోన్ నెం. 4941

హైదరాబాదు, సెప్టెంబరు 2

120- శేర్లు.	పల్లాఒక్కంటికి	
కొడ్డుబియ్యం	54-0-0	57-0-0
నెంబర్లు కొ॥	57-0-0	61-0-0
పాంబర్లు కొ॥	67-0-0	70-0-0
కూకలు	36-0-0	42-0-0
వరంగల్ సాం॥	69-0-0	72-8-0
కందులు పెద్దవి	56-0-0	58-0-0
కందులు చిన్నవి	50-0-0	54-0-0
మినుములు	50-0-0	50-8-0
పెసగలు	51-0-0	53-12-0
శెల్లం	48-0-0	52-0-0
పెసళ్లు	55-0-0	58-8-0
శెల్లకొన్నలు	40-8-0	42-0-0
పప్పుకొన్నలు	38-0-0	38-8-0
మిరపకాయలు	170-0-0	192-0-0
పసుపు	54-0-0	55-0-0
పుల్లిగడ్డ కొ॥	14 8-0	21-8-0
చింతపండు కొ॥	50-0-0	70 0-0
పల్లపులువలు		38-0-0
తెల్లనువ్వులు	100-0-0	112-0-0
లోధర్ శక్కర (సం॥18)		105.8.0
పెద్దకందిపప్పు		78-0-0
చిన్నకందిపప్పు	70-0-0	72-0-0
పెసరపప్పు		66-0-0
పెసరపప్పు	68-0-0	74-0-0
మినుపపప్పు		68-0-0
లంకపిండి	64-0-0	65-0-0
ఆముదాలు	61-8-0	62-0-0
21 శేర్ల మణుగు		
అల్లం	9-0-0	10-8-0
మొల్లిగడ్డ	10-8-0	12-0-0
పల్కు మూటె		17-14-0
ఆలుగడ్డలు		5-'-0

ఈప్రకారము యీరోజు అయిన ధరలు వ్రాయించినాము గిట్టిన సరుకులు పంపవచ్చును. తెప్పించుకోవచ్చును.

వెండి, బంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య దుకాణం.

సిద్ధంబర్ బజార్, ఫోన్. నెం- 4890

హైదరాబాదు, సెప్టెంబరు 2

బంగారం	108-0-0
అశోక చీపులు	108-8-0
సవరను	70-0-0
వెండి తు. 100 కి.	182-0-0
చిల్లర తు. 1 కి.	1-12-6

మిత్రామండలి దీనికయ్యే ఖర్చును భరిస్తున్నది. డా॥ దీక్షిత్ పని చేస్తున్నారు. హైదరాబాదు మేయర్ శ్రీ కృష్ణస్వామి ముదిరాజు గత నెలలో దీనిని ప్రారంభించారు.

ఎ.పి.సి.సి. కార్యవర్గ సమావేశ కార్యక్రమం

(మా వి.)

వరంగల్లు, సెప్టెం 2

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటి కార్యవర్గ సమావేశం సెప్టెంబరు 7 వ తేదీన వరంగల్‌లో జరుగుతుందనీ, ఇందు రాష్ట్రమంత్రులు అందరూ పాల్గొంటున్నారని జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ యన్. యతిరాజరావు పత్రికా విలేఖరుల సమావేశములో వెల్లడి చేశారు.

ప్రదేశ్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శుల సమావేశంలో తీర్మానించిన ప్రకారం ఎ.ఐ.సి.సి. సమావేశాలు 'వతి సంవత్సరం వేర్వేరు ప్రాంతాలలో ఏలా జరుగుతున్నాయో అదే విధంగా ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గ సమావేశాలు రాజధానిలో జరిగే కంటె జిల్లాల్లో జరుపాలనే నిర్ణయం ప్రకారం మేరకు, వరంగల్లు నుండి ప్రప్రథమంగా ఆహ్వానం అందినందున ఈ సమావేశం ఇచ్చట జరుపవిశ్చయించ బడిందని ఆయనఅన్నారు.

సెప్టెంబరు 7 వ తేదీ ఉదయం 9 నుండి 12 గంటల వరకు వరంగల్ జిల్లాల యందలి 67 మండల కాంగ్రెసు సంఘాల అధ్యక్ష, కార్యదర్శుల, తాలూకా కాంగ్రెస్ కమిటీల అధ్యక్ష, కార్యదర్శుల, ఎం.ఎల్.ఎ. ల, ఎం. పి. ల సమావేశం శ్రీ ఆకారపు నర్సింగం దేవాలయ ఆవరణలో జరుగుతుంది. ఈ సమావేశానికి శ్రీ యన్. యతిరాజరావు అధ్యక్షత వహించగా శ్రీయుతులు, యన్. సంజీవరెడ్డి, కళా వెంకట్రావు, పి. రంగారెడ్డి ప్రభృతులు ఉపన్యసిస్తారు. (ఇందు పత్రికా విలేఖరులకు ప్రవేశం లేదు)

12 గంటలనుండి 1 గంట వరకు మంత్రుల సమక్షంలో మెడికల్ కళాశాల కమిటి సమావేశం ఆజంజాహి మిల్లు అతిథిగృహంలో జరుగుతుంది, ఇందు మెడికల్ కళాశాల స్థాపనావశ్యకతకు వలయు ఆర్థిక సహకారముపై చర్చలు జరుగుతవి. ఈ కమిటికి జిల్లా కలెక్టర్ అధ్యక్షులు, కార్యదర్శి శ్రీ యన్. యతిరాజరావు.

ఆహూతులకు మధ్యాహ్నం శ్రీ ఆరెల్లి బుచ్చయ్య వరంగల్ కోటలో భోజనాలు ఏర్పాటు చేశారు.

3 గం-నుండి 6 గంటలవరకు ఎ.పి.సి.సి. కార్యవర్గ సమావేశం జరుగుతుంది.

6-30 నుండి ఆజంజాహి మిల్లు గ్రౌండులో బహిరంగసభ జరుగుతుంది. ఇందు మంత్రులు ప్రముఖ కాంగ్రెస్ నాయకులు ప్రసంగిస్తారు.

రాత్రి భోజనాలు శ్రీ వై. ఆగయ్య గృహంలో జరుగుతాయి.

వరంగల్, భాజీపేట రైల్వేస్టేషన్లలో వాలంటీర్లు సిద్ధంగా వుంచబడుతారు.

ఈ సమావేశానికి ఈ క్రింది ప్రముఖులు ఆహ్వానించ బడినట్లు, దాదాపు అందరూ పాల్గొనగలన్నట్లు తెలుస్తున్నది:

శ్రీ యుతులు. యన్. నరోత్తమ రెడ్డి ఎ. సి. సుబ్బారెడ్డి ఆలపాటి వెంకట్రామయ్య కొండా లక్ష్మణ్, పి. వి. నర్సింహారావు, ప్రగడ కోటయ్య, కె. అచ్యుత రెడ్డి, పాగా పుల్లారెడ్డి, గొట్టిపాటి బ్రహ్మయ్య, మద్దూరి సుబ్బారెడ్డి, చెన్నారెడ్డి, మంథెన వెంకట్రావు, జి సంజీవరెడ్డి, యం. ఆర్. అప్పారావు, ప్రభృతులు; రాష్ట్ర మంత్రులు, జిల్లాయందలి మండల కాంగ్రెస్, తాలూకా కాంగ్రెస్ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, యం.ఎల్.ఎలు, ఎం.పి.లు దాదాపు 800 మంది ప్రతినిధులు హాజరౌతారు.

వరంగల్ జిల్లా ఇరిగేషన్ మహాసభ అమరు నాడు రాష్ట్ర విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ జె వి. నర్సింగరావు అధ్యక్షతన జరుగుతుందని శ్రీ యతిరాజరావు తెల్పారు.

.....

యు. పి. ఐ. ని గూర్చి రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ తీర్మానం

హైదరాబాద్, సెప్టెం 2

యు. పి. ఐ. వార్తా సంస్థ ఆవశ్యకత ఎంతైనా ఉన్నందునను మరొక కొత్త అఖిలభారత వార్తా సంస్థ పర్పాటు కాగల అవకాశాలు లేనందునను ప్రభుత్వం యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియావార్తా సంస్థ వ్యవహారమందు జోక్యం కల్పించుకొని దాన్ని ఒక స్టాట్యుటరీ కార్పొరేషన్ అజమ్మాయిషీ క్రిందికి తేవాలని కోరుతూ గత శనివారంనాడు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ కార్యవర్గం ఒక తీర్మానం కావించింది.

——

హోంశాఖ విభాగం న్యాయ శాఖకు మార్పు

న్యూఢిల్లీ, సెప్టెం 2

"పేదలకు న్యాయ సహాయం" అను విషయం మునుపు హోం శాఖ ఆధీనంలో ఉండేది దాన్ని యిప్పుడు న్యాయ శాఖకు మార్చుతూ రాష్ట్రపతి ఉత్తర్వు చేశారు.

అమెరికన్ సహాయ కార్యక్రమం క్రింద ఇరాన్‌కు మేలురకపు గోధుమ విత్తనాలు సరఫరా చేయబడినవి. టాబ్రిస్ రాష్ట్రంలో ఆ గోధుమ పంటను అమెరికన్ ప్రాంతీయ సహాయ కార్యక్రమం డైరెక్టర్, ఇరానియన్ కో-డైరెక్టర్ పరీక్షిస్తున్నారు

చేనేత సహకార సంఘం పెద్దల పక్షపాతవైఖరి?

ఇద్దరు సికింద్రాబాద్ శాఖ సభ్యుల ప్రకటన

హైదరాబాద్, సెప్టెం 2

సుల్తాన్‌షాహి గౌలిపురా ప్రాంత చేనేత పారిశ్రామికులు సికింద్రాబాద్ చేనేత సహకార సంఘ సభ్యులునగు శ్రీ ఏలూరు లక్ష్మయ్య శ్రీ శిరుమల్ల తిరుపతయ్య ఇలా వ్రాస్తున్నారు:

"మేము సికింద్రాబాద్ చేనేత సహకార సంఘ సభ్యులము. సంఘము సుమారు ఆరు సంవత్సరములనుండి చాల జయప్రదముగా నడుచుచున్నది. కాని మాకు సంఘమునుండి వుత్పత్తి విషయములో ఏలాటి సహాయముగాని మా సరుకులు ఖరీదు చేయుట కాని జరుగలేదు. సంఘ పెద్దలు వారికి అనుకూలమైన వారినుండి వేల రూపాయిల వస్తువులను ఖరీదుచేయుచున్నారు. మా ప్రాంత సభ్యులకొరకు శాలిబండలో పెద్ద ఫ్యాక్టరీ పెట్టినారు. అందులో కూడ మాకు పని కల్పించుటలేదు. వేరే వారిని కూలివారివలె పనిచేయించుచున్నారు. మాచేనేత వారి విషయమై కేంద్ర ప్రభుత్వము లక్షల రూపాయిల సహాయము చేయుచున్నది. కాని మా బీదల మొరవినేవారు ఎవరూలేరు. మా బీదలకై ప్రభుత్వమువారు గృహములు కట్టుటకు కొన్ని గృహములు కేటాయించారు. కాని సంఘ పెద్దలు యిక్కడికి 23 మైళ్ల దూరములో అలియాబాద్ అను ఒక గ్రామములో కట్టించపూనుట చాల శోచనీయము. ఎందుకనగా చిన్న చిన్న గ్రామములలో అందరికి గృహములు యుండును, మరియు అక్కడ యిదువరకు యిరువది అయిదు వేల రూపాయిల సంఘ డబ్బుతో అక్కడ ఒక భవనము కట్టించియున్నారు. ఇక్కడ రాజధానినగరమైన హైదరాబాద్‌లో కూడ చాల మందికి స్వంత గృహములు లేక చాల బాధలు పడుచున్నారు. కావున ప్రభుత్వము వారు మరియు సంఘ నాయకులు, ఆలోచించి మా ప్రాంతములో నే యిండ్లు కట్టించగలరని కోరుచున్నాము. సంఘ పెద్దలే సంఘమునుండి ఎక్కువ లాభములు పొందుచున్నారు. తక్షణమే మాకు సంఘమునుండి పని కల్పించి గృహములు కట్టించి ప్రభుత్వము చేయుచున్న సహాయములు సంఘ సభ్యులకు న్యాయముగా దొరుకునట్లు చేయగలరని మనవి. ప్రభుత్వము వారు చేయుచున్న సహాయము ఎవరికి లంభించుటలేదు; చాల దుర్వినియోగము చేయుచున్నారు. .....

హైదరాబాద్ దివ్యజ్ఞాన సమాజం ఆధ్వర్యాన గురువారము సెప్టెంబరు 4 వ తేదీ సాయంత్రము 6-30 లకు హనుమాన్ పేట్లి లోని సొసైటీ హాలులో న్యాయమూర్తి శ్రీ పి జగన్మోహనరెడ్డి ప్రసంగిస్తారు.

——

ఉడిత్యాల గ్రామ దివ్యజీవన సంఘ ఆధ్వర్యమున 7 సెప్టెంబరు ఆదివారం రోజున మహాభూమండలేశ్వర శ్రీస్వామి శివానంద సరస్వతి మహారాజు హృషికేశ్ వారి 72 వ జన్మదినోత్సవము జరుపబడును.

రెండో ప్రణాళికలో నౌకల అభివృద్ధికి 45 కోట్ల కేటాయింపు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 2

భారతదేశ నౌకాయాన చరిత్రకడు ఉజ్జ్వలమైనది. సుమారు 5,000 సంవత్సరాలనుంచీ భారతదేశం నౌకాయానానికి అలవాటుపడింది నౌకా నిర్మాణ శాస్త్రం భారత దేశంలో చిరకాలం క్రిందటే అభివృద్ధిచెందింది ఆఫ్రికా, మెడగాస్కర్, పర్షియా, మలేషియాలతో భారతదేశం నౌకా వ్యాపారాన్ని కొనసాగిస్తూవుండేది.

భారతదేశంలో బ్రిటిషు, పరిపాలన స్థిరపడినప్పటినుంచీ, భారతీయ నౌకా వాణిజ్యం దెబ్బతిన్నది. గతశతాబ్దం చివరలో భారతీయ నౌకా వ్యాపారులను తొలిసారిగాని, బ్రిటిషు తదితర నౌకా వాణిజ్య సంస్థలు భారతీయ నౌకా వ్యాపారాన్ని గుత్తకు తీసుకున్నాయి.

విదేశ వాణిజ్యంలో భారతీయ నౌకలు ఎక్కువగా పాల్గొనడానికి కోస్తా వ్యాపారాన్ని ప్రత్యేకించడానికి వీలుకల్పించే నిమిత్తం తొలిపంచవర్షప్రణాళికలో 18కోట్లరూపాయల సొమ్ము కేటాయించారు. ఈ మొత్తం నౌకా వాణిజ్య సంస్థలకు ఋణ సహాయంచేయడానికి ప్రభుత్వ రంగానికి చెందిన ఈస్టర్న్ షిప్పింగు కార్పొరేషనుకు పెట్టుబడికి వినియోగపడింది.

తొలి పంచవర్షప్రణాళికా కాలం చివరకు భారతీయ నౌకావాణిజ్య సంస్థలకు 126 నౌకలు వున్నాయి. ఇందులో 90 నౌకలు కోస్తా వ్యాపారానికి, 36 నౌకలు విదేశ వ్యాపారానికి వుపయోగిస్తున్నారు. భారతీయ నౌకలు ప్రస్తుతం సన్నేజి 4,79,799 టన్నులు.

ద్వితీయ ప్రణాళికా కాలములో యీ టన్నేజిని 9,00,000 టన్నులకు పెంపొందించాలని తలపెట్టారు. తత్ఫలితంగా భారతదేశ విదేశ వాణిజ్యములో మొత్తంలో నూటికి 12 నుంచి 15 వంతులు. ఇరుగు పొరుగు దేశాలతో వాణిజ్యం నూటికి 50 వంతులు భారతీయ నౌకలద్వారా కొనసాగడానికి అవకాశం లభిస్తుంది. ప్రస్తుతం విదేశ వాణిజ్యం మొత్తంలో నూటికి 5 వంతులు. పొరుగు దేశాలతో జరిగే వాణిజ్యంలో నూటికి 40 వంతులు మాత్రం భారతీయ నౌకలు కొనసాగిస్తున్నాయి.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో నౌకల అభివృద్ధికి 45 కోట్ల రూపాయలు కేటాయించారు. తొలి ప్రణాళికా కాలంలో విదేశాలకు యిచ్చిన ఆర్డర్లకు అవసరమైన 8 కోట్ల రూపాయలు, ఈస్ట్రన్ షిప్పింగు కార్పొరేషను సరాసరి పెట్టుబడికింద 20 కోట్ల రూపాయలు కూడా పై మొత్తంలో చేరివున్నాయి.

అదనపు నౌకలను సేకరించడానికి అవసరమైన ధనాన్ని సమకూర్చడానికి షిప్పింగు అభివృద్ధి నిధిని నెలకొల్పడానికి యిటీవలే అంగీకరించారు.

——

హైదరాబాద్, సెప్టెంబర్ 2

శ్రీ ఎ. హెచ్. సిద్దీకిని న్యాయశాఖలో అసిస్టెంటు సెక్రటరీగా నియమించడానికి ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమిషన్ అంగీకరించినది.

వ్యవసాయ కళాశాలా విద్యార్థులు

రైతులకి సాయం చేయాలని తీర్మానం

బెంగుళూరు, సెప్టెం 2

దేశంలో వ్యవసాయోత్పత్తి పెంపొందించేందుకు వ్యవసాయ కళాశాలల్లో ఉపాధ్యాయులూ, విద్యార్థులూ, రైతులకిసాయపడాలని భారత కేంద్ర వ్యవసాయ పరిశోధనా సమితి సమావేశం తీర్మానంచేసింది. సమితి ఉపాధ్యక్షులు డాక్టర్ ఎం. ఎస్. రంధ్వా ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

వచ్చే దాళవాపంట కాలంలో వ్యవసాయ విద్యార్థులు రైతుకి సాయపడాలని తీర్మానంలోవుంది. విత్తడం, వారు పోయడం, కోయడం విషయాలల్లో విద్యార్థులు రైతులకి సాయపడడంవల్ల, విద్యార్థులకి రైతుల్తో ప్రత్యక్ష సంబంధం యేర్పడి, ఆహారోత్పత్తి విషయంలో రైతుల సాధక బాధకాలు తెలుసుకోగలుగుతారు.

మరో తీర్మానంలోయిప్పటివరకూ సమాజాభివృద్ధి బ్లాకులతో సంబంధం లేని వ్యవసాయ కళాశాలల్ని యికనుంచి సమాజ వికాస బ్లాకులకి సంబంధం పెట్టాలని కోరబడింది.

వ్యవసాయ పశువైద్య కళాశాలల అధ్యక్షులు విద్యార్థి గోష్ఠులు యేర్పరచాలన్న సూచన ఆమోదించారు.

వ్యవసాయ కళాశాలల్లో విద్యార్థులకై పాఠ్యగ్రంథాలు చవుకగా పెద్ద ఎత్తున అచ్చువేయడానికి 5 లక్షల రూపాయలతో ఒక నిధి ఏర్పడాలన్న ప్రతిపాదన ఆమోదించారు. వ్యవసాయ విద్యాబోధ దేశం అంతటా ఒకే స్థాయిలో వుండేదుకు ఇటీవల ఏర్పర్చిన మాండలిక పరిశోధనా కళాశాలల్లో బోధనా ప్రణాళిక మార్చడానికి ఆమోదం తెలిపారు

భద్రాచలం వీధుల్లో పడవలమీద ప్రయాణం

భద్రాచలం, సెప్టెం 2

భద్రాచలం వీధుల్లో నాటువావలు, మోటారు లాంచీలమీద తిరుగవలసి వస్తున్నది.

భద్రాచల రాముని దేవాలయం ఉన్న ప్రధానవీధి, కొండకు దగ్గరలో ఉన్న కొన్నివీధులు మినహా భద్రాచలమంతా గోదావరి మయమైంది కార్యాలయాలు నివాస భవనాలూ నీటమునిగాయి. తంతితపాలా కార్యాలయం చుట్టూనీరే

VARMA PHARMACY PRIVATE Ltd.,
POONA - 2.

అమృత్

పై కనబరచిన "అమృత్" ప్రతి ఇంటియందును యుండవలసిన మందు; దీనికి అన్ని నొప్పులను దూరము చేయగల శక్తియున్నది. తల నొప్పి త్వరితముగా అన్ని మందులకన్న గుణమునిచ్చి చూపగలశక్తి యున్నది. దీనిని పెద్దలందరు కూడ ఉపయోగించవచ్చును.

ప్రతిచోట అమ్మబడును

రాహత్ మహల్ & రంజిత్
ముషీరాబాద్. రాయ్‌చూర్.

ప్రభాత్ పిక్చర్స్

ఆడపెత్తనం

తా: అంజలి, నాగేశ్వరావు, రేలంగి.

దీపక్- హైదరాబాద్.

మరియు రామా టాకీస్- వరంగల్. అశోక్- నిజామాబాద్.

సెప్టెంబర్ 5 శుక్రవారము నుండి గొప్ప విడుదల

ఉత్తమ సాంఘిక చిత్రము

సున్నీ ఆర్ట్ ప్రొడక్షన్స్

* మాలిక్ *

తా॥ సురయ, తలత్‌మహమూద్, జీవన్, రూప్‌మాల, లలితాపావర్ కుమార్, ముక్రి, పారో, బద్రిప్రసాద్ మరియు రాధాకృష్ణ.

నిర్మాత: నౌషాద్. దర్శకత్వం: ఎస్. ఎం యూసఫ్. సంగీతం: గులాం మహమ్మద్

-: ఒకే పర్యాయం :-

దిల్‌షాద్ & అలంకార్
హైదరాబాద్. సికింద్రాబాద్.
కపూర్‌చంద్ బ్రదర్స్ (బెంగుళూరు) విడుదల.

(Trupix)

4 వ సంయుక్త వారము

శ్రీ ప్రొడక్షన్స్

మంచి మనసుకు మంచి రోజులు

(తెలుగు)

తా॥ ఎన్. టి. రామారావు, రేలంగి, రమణమూర్తి, గిరిజ.

సాగర్ రాజేశ్వర్
హైదరాబాదు. సికింద్రాబాదు.
మార్కండేయ వరంగల్. రమేష్ నిజామాబాద్.

రాజశ్రీ పిక్చర్స్.

(CIMA)

మలేరియా నిర్మూలన కార్యక్రమం నిమిత్తం 2 కోట్ల సహాయం

ఇండియా-అమెరికాలమధ్య ఒడంబడిక

న్యూఢిల్లీ, సెప్టెం 2

మలేరియా నిర్మూలన కార్యక్రమం నిమిత్తం ఇండియాకు 2.1 కోట్ల రూ. (4,400,000 డాలర్లు) ధన సహాయం అందచేయబడుతుంది. ఈ విషయమై ఇండియా ప్రభుత్వానికి అమెరికా సాంకేతిక సహకారసంస్థకుమధ్య ఒడంబడిక కుదిరింది.

దాదాపు 7,150 టన్నుల డి-డి-టిని ఖరీదు చేయడానికి యీ సొమ్ము వినియోగించబడుతుంది.

మలేరియా నివారణ కార్యక్రమాన్ని మలేరియా నిర్మూలన కార్యక్రమం క్రింద మార్చడానికి వీలుగా జూన్ 30వ తేదీతో అంతమైన అమెరికా ఆర్థిక సంవత్సరంలో అమెరికా ప్రభుత్వం ఇండియాకు 120 లక్షల డాలర్ల ఆర్థిక సహాయాన్ని అందచేసింది. 1952లో ఇండియా అమెరికా కార్యక్రమాన్ని ప్రారంభించింది లగాయితూ, అమెరికా ప్రభుత్వం మలేరియా నివారణ నిర్మూలన కార్యక్రమాలకుగాను ఇండియాకు సుమారు 441 లక్షలడాలర్ల సొమ్మునమంజూరు చేసింది. ఈ వేళ కుదిరిన ఒడంబడికపై ఆర్థిక మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి, శ్రీ ఎస్. సి సేన్ గుప్త ఐ-సి-ఎస్, అమెరికా సాంకేతిక సహకార సంస్థ ఆక్టింగు డైరెక్టరు శ్రీ హారీ ఏ హిండెరర్ సంతకాలు చేశారు.

మలేరియా నిర్మూలన కార్యక్రమం ఫలితంగా ఏటా 7 కోట్ల 50లక్షల మంది జనం మలేరియానుండి విముక్తులు కాగలరని అంచనా వేయబడింది.

——

ఆంధ్ర రచయితల సంఘంశాఖ స్థాపన

సిద్దిపేట, సెప్టెం 2

పూర్వికుల పుణ్యాహవాచనముతో అధునికుల ఆనందగీతులతో ఆంధ్రరచయితల సంఘశాఖ ఇక్కడ స్థాపించబడింది.

సిద్దిపేట కళాశాలావరణములో జరిగిన ఈ రచయితల సమావేశమునకు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీయస్. కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు ఆయన తమ అధ్యక్షోపన్యాసములో ప్రాచ్య భాషలలో తెలుగు భాషకుగల అగ్రస్థానమును గురించి పంచద్రావిడభాషలలో తెలుగుభాషకుగల మార్దవమును గురించి తెలిపారు.

తరువాత శ్రీ బి రామచంద్రం 'ఆంధ్ర రచయితల సంఘం' నియమావళి, ఉపనియమావళిని చదివి వినిపించారు.

శ్రీయుతులు హెచ్. వెంకటరామయ్య పంతులు, పి. గోపాలకృష్ణమూర్తి, బి. కమలా సుబ్రహ్మణ్యరావు కూడా ఉపన్యసించారు. (ఒ-వి)

నేడే చూడండి:

జార్ ప్రొడక్షన్స్ వారి

24 గంటలు

తా॥ * షకీల. * ప్రేమ్‌నాథ్, * కె. యన్. సింగ్, * నిమీ.

లిబర్టి

హైద్రాబాద్.

&

ప్యారడైజ్

సికింద్రాబాద్.

రషీద్ మెహతా రిలీజ్.

CIMA





లెబనాన్‌లోని బేరూట్‌లోఉన్న అమెరికన్ విశ్వవిద్యాలయం లాబొరేటరీలో శిక్షణ పొందుతున్న వైద్యశాస్త్రవేత్తలు. ప్రతి సంవత్సరం సమీప ప్రాచ్యంలోని వందలాది విద్యార్థులకు ఆ విశ్వవిద్యాలయం ఉపకార వేతనాలు ఇస్తున్నది.

ప్రభుత్వోపాధ్యాయ సంఘం నూతన ఎన్నికలు

అధ్యక్ష కార్యదర్శులుగా శ్రీ వి. పి. రాఘవాచారి, కె. రామచంద్రారెడ్డి తిరిగి ఎన్నిక

హైద్రాబాద్, సెప్టెం 2

ప్రభుత్వోపాధ్యాయసంఘ అధ్యక్ష కార్యదర్శులుగా శ్రీ వి. పి. రాఘవాచార్యులు, కె. రామచంద్రారెడ్డితిరిగి పోటీలేకుండా ఎన్నుకోబడినట్లు ఎన్నికల అధికారి శ్రీ ఎ. యస్. రావు ప్రకటిస్తున్నారు.

ఉపాధ్యాయ సంఘపు ఎన్నికల కార్యక్రమంలో ఆగస్టు 30 సాయంత్రం నామినేషన్ల పరిశీలన జరిగినది. వివిధ జిల్లాశాఖలనుండి పోటీలేకుండా ఎన్నుకోబడిన ఇతరులుదిగువపేర్కొనబడుచున్నారు.

కరీంనగరం: అధ్యక్షులు శ్రీ డి రాజన్న అసిస్టెంటు మట్టీపర్సన్ హైస్కూలు కరీంనగరం, సంయుక్త కార్యదర్శి: శ్రీ ఎల్. బాలకిషన్‌రావు ఉపాధ్యాయుడు హైస్కూలు హుజూరాబాద్, హైద్రాబాద్‌నగరం: అధ్యక్షులు శ్రీ షబ్బీర్‌హుస్సేన్ ఉపా. హైస్కూల్ చౌక్, ఉపాధ్యక్షులు: శ్రీమతి కాంతాదేవి సక్సేనా ప్ర-ఉ బాలికల ప్రా-పాఠశాలమొగుల్పురా, కార్యదర్శి:శ్రీ శ్రీనివాసరావుఉపా. మా. పాఠశాల మొగల్పురా, అర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ ఈ వరదరాజులు మా. పా. ఆజంపూరా, హైద్రాబాదు జిల్లా:- అధ్యక్షులు, శ్రీ పి. వి. రామకృష్ణారావు. ఉపా. బేసిక్ శిక్షణాలయము మేడిచల్. కార్యదర్శి శ్రీ పి. రామయ్య ఉపా. హైస్కూల్ సికింద్రాబాదు సంయుక్త కార్యదర్శి: శ్రీ వి. నాగనాథం, మా. పా. కలాసిగూడ కోశాధికారి: శ్రీ పి. రామకోటేశ్వర్ రావు, ప్రా. పా మార్కెటు వీధి సికింద్రాబాదు,మహబూబునగరం జిల్లా:- అధ్యక్షులు శ్రీ వి. వెంకటరత్నం, హైస్కూల్ మహబూబు నగర్ కార్యదర్శి శ్రీ ఎమ్. కృష్ణయ్య గుప్త, పాత (మా.పా) మహబూబు నగరం సంయుక్త కార్యదర్శి శ్రీ కృష్ణమూర్తి పాత (మా. పా) మహబూబ్ నగరం మెదకు జిల్లా: కార్యదర్శి శ్రీ బి. ఎస్. జాన్ ఉపా. ప్రా పా. సంగారెడ్డి, సంయుక్త కార్యదర్శి శ్రీ బి. ఎల్. నారాయణరావు, ప్రా. పా. సిద్దిపేట, కోశాధికారి శ్రీ జయరాములు, ఉపా. ప్రా. పా. సంగారెడ్డి, నల్లగొండ జిల్లా, అధ్యక్షులు శ్రీ నాగేందర్ రావు హైస్కూల్ భువనగిరి, ఉపాధ్యక్షులుశ్రీ ఎమ్. ఎ. ఆజీం హైస్కూల్ నల్లగొండ, కార్యదర్శి శ్రీ జోసఫ్ విజయరావు, మా. పా. నల్లగొండ, అర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ నాగంమల్లారెడ్డి, ఉ పా. హైస్కూల్ నల్లగొండ, కోశాధికారి శ్రీ ఎ యాదగిరి ఉపా. హైస్కూల్ నల్లగొండ, నిజామాబాద్ జిల్లా:- అధ్యక్షులు: శ్రీ రామచందర్ సింగ్, ఉ. పా. హైస్కూల్ నిజామాబాదు, ఉపాధ్యక్షులు: శ్రీ గంగారాంరెడ్డి, ఉపా, హైస్కూల్ నిజామాబాదు,సంయుక్త కార్యదర్శి: శ్రీ వెంకటరెడ్డి ఉపా. హైస్కూల్ నిజామాబాద్, అర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ వెంకోబ ప్ర. ఉ ప్రా. పా. నిజామాబాదు, కోశాధికారి శ్రీ వి ఆర్. మహావాది ఉపా. హైస్కూల్ నిజామాబాదు.

వరంగల్లు జిల్లా- అధ్యక్షులు: శ్రీ ఎమ్. సత్యనారాయణరావు హెడ్మాస్టర్ హైస్కూల్ శంభుని పేట వరంగల్లు; కార్యదర్శి: శ్రీ డి. జెడ్సన్ ఉపా-హైస్కూల్ లష్కర్ బజార్ హనుమకొండ, సంయుక్త కార్యదర్శి: శ్రీ ఎమ్. సత్యనారాయణ ఉపా-ప్రా.పా. దేవరుప్పుల జనగామ తాలూకా, అర్గనైజింగ్ సెక్రటరీ: శ్రీ బి వీరయ్యఉ పా ప్రా.పా. మడికొండ వరంగల్లు తాలూకా కోశాధికారి:శ్రీ అబ్దుల్ జబ్బార్ ఉపా, కొత్త (మా.పా) హనుమకొండ. మిగిలిన స్థానాలకు పోటీచేసేవారి పేర్లు ప్రకటింపబడినవి. ఉపసంహరణ చివరి తేది సెప్టెంబరు 6 ఎన్నికలు ఈ నెల 20 న జరుగుతాయి.

పేకమిటీకి ప్రభుత్వోపాధ్యాయ సంఘ మెమొరాండం

హైద్రాబాద్, సెప్టెం 2

ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోపాధ్యాయ సంఘము తరఫున పేకమిటీకి సమర్పింపబడిన ముఖ్యాంశములు:— మెమొరాండం మొత్తం 28 పేజీలున్నది. ఉపాధ్యాయుల ప్రతిపత్తి, సర్వీసు నిబంధనలు, సౌకర్యములు మొదలైనవి సమగ్రముగ ప్రకటింపబడినవి. ఉపాధ్యాయ వృత్తి సాంకేతిక వృత్తిగ పరిగణింపుమని కోరబడినది, కనీసపు జీతము రు. 1-0-0 ఉండవలెననియు, రెండు గ్రేడులమ అమలు పరుపవలెనని సిఫారసు చేయబడినది. మొదటి గ్రేడుకు కనీసపు అర్హత బి ఏ, రెండవదానికి మెట్రిక్.

1 వ గ్రేడు: 150-8-190-10-260 ఇ.బి. 15-825-ఇ.బి. 20-945.

2 వ గ్రేడు: 85-5-110-190 ఇ.బి-10-250.

ప్రత్యేకరకమైన పనికి అదనపు అలవెన్సులు యివ్వవలెనుగాని ప్రత్యేక గ్రేడులు కూడదు. కేంద్ర, రాష్ట్ర పే స్కేళ్లలో భేద ముండరాదు. పెన్షన్ గ్రాట్యుయిటి ఉపాధ్యాయుల పట్ల అమలు జరుపవలెను. గృహసౌకర్యం. ఉచితవైద్యం, ఉపాధ్యాయుల పిల్లల కుచితవిద్య, ప్రత్యేకమైనఅప్పులు అవసరమని స్పష్టంచేయబడినది. ప్రభుత్వ సంస్థలందు, ప్రైవేటు సంస్థలందుఒకే విధానము ఉండవలెనని తెలుపబడినది. తక్కువ విద్యార్హత ఉండిపైతరగతులకు బోధించు ఉపాధ్యాయులకు తమ గరిష్ఠ జీతమును పొందుచుండినా అదనపు వేతనమివ్వవలెనని అర్థింపబడినది. ఎఫిషియన్సీబార్ దాటుటకు సాధారణముగ అవరోధము కలిగింపరాదు. నిష్పక్షపాతమైనవర్గముద్వారా నిర్ణయించుట ఉత్తమైనది అనిపేర్కొనబడినది.

పేకమిటీని కలిసిన డెప్యుటేషను సభ్యులు శ్రీ కె. రామచంద్రారెడ్డి శ్రీవామనరావు, శ్రీఖలీల్ హుస్సేన్ ప్రతి అంశమును విపరముగా సభ్యులు చర్చించిరి.

—....

దళిత జాతీయ సంఘ కవాడిగూడా శాఖ స్థాపన

హైద్రాబాద్, సెప్టెం 2

కవాడిగూడాలోని శ్రీ చిత్రాల నరసింహం కాంపౌండ్ లో దళిత జాతీయ సంఘము, మండలి కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రెటరీ శ్రీ సోమలింగం (ముషీరాబాదు)చేత దళిత జాతీయ సంఘ శాఖ స్థాపించబడినది. ఈ దళిత జాతీయ సంఘమునకు ఎన్నుకోబడిన కార్యకర్తలు వీరు:

ప్రెసిడెంటు: కె. దుర్గయ్య, ఉపాధ్యక్షుడు: ఎం. అంజయ్య, జనరల్ సెక్రటరీ: వై. మల్లేశ, సంయుక్త కార్యదర్శి: ఎస్. రమేశ్ చేర్‌మన్: శ్రీ జి. బాలయ్య ఆర్గనైజింగ్ కార్యదర్శి: ఎస్. నర్సింహ.

పుట్టుకురుపువ్యాధి

తొలిదశలోనే కనిపెట్టడం సాధ్యమట

మాస్కో, సెప్టెంబరు 2

పుట్టుకురుపును తొలిదశలోనే కనుగొనడం సాధ్యమని ప్రఖ్యాత సోవియటు విజ్ఞాన శాస్త్రవేత్త అలగ్జాండర్ చిజెవ్‌స్కి అభిప్రాయపడుతున్నాడు. రక్తప్రవాహాన్ని గురించి ఆయన వ్రాసిన గ్రంథంలో ఈవిషయం వెల్లడింపబడినది. సోవియటుదేశ విజ్ఞాన శాస్త్రపరిషత్తువారుఆగ్రంథాన్ని ప్రకటిస్తున్నారు.

రక్తనాళాలు చిందరవందరగాఉండవని, ఒక పద్ధతి ననుసరించి యేర్పాటై ఉంటాయనీ అవిజ్ఞాన శాస్త్రవేత్తనిర్ధారణచేశారు. రక్తనాళాల్లోని "ఎరిథ్రోసైట్లు" కదలికలను వివరించే పరిశోధనలను ప్రొఫెసర్ చిజెవ్‌స్కి జరిపారు. ఆరోగ్యవంతుడైన మానవునిలో కచ్చితమైన సంఖ్యలో కొన్ని ఎర్ర రక్తకణాలు రక్తనాళాల్లో ఒక క్రమమైన పద్ధతిలో యేర్పాటై ఉంటాయి. వ్యాధులు అటువంటి క్రమమైన పద్ధతిని భంగపర్చి రక్తనాళాల్లోని"ఎరిథ్రోసైట్ల" సంఖ్యను తగ్గిస్తాయి, ఈపరిశోధనల దృష్ట్యా పుట్టకురుపు వ్యాధిని దాని తొలిదశలోనే కనుగొనవచ్చునని ప్రత్యక్షంగా ఋజువుచేయబడింది. (టాస్)

——

శ్రీ మోటూరి సత్యనారాయణ

న్యూఢిల్లీ, సెప్టెం 2

శ్రీ మోటూరి సత్యనారాయణ (పార్లమెంటు సభ్యుడు) ఆకాశవాణి మద్రాసు కేంద్రం కార్యక్రమాల సలహా సంఘంలో 1957 నవంబరు 26 నుంచి మరొక రెండు సంవత్సరాలకు సభ్యులుగా నియమితులైనారు.

....—

ఉత్తర గుజరాత్‌లో తొలకరి

అహ్మదాబాద్, సెప్టెం 2

గత పదిహేను దినాలుగా తీవ్రంగా ఎండలుకాసి గత రాత్రి అహ్మదాబాద్‌లో వర్షాలు పడ్డాయి. ఉత్తర గుజరాత్‌లో కూడా వానలు పడ్డాయని తెలుస్తున్నది.

అహ్మదాబాదులో రెండు గంటల పాటు వర్షం పడినందున పల్లపు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. ఈ వర్షాలవల్ల అనావృష్టికి గురైన ఉత్తర గుజరాత్‌లో పంటలకు మంచి అవకాశం లభించినట్లు భావించబడుతున్నది.

....—

ఢిల్లీ పి.ఎస్.పి. వారి ప్రదర్శనలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 2

ఢిల్లీ పి ఎస్.పి.కి చెందిన 200 మంది నిన్న పార్లమెంటుభవనంముందు ఆహార ధాన్యాల ధరల తగ్గింపును కోరుతూ ప్రదర్శనలు జరిపారు. చినుకులు పడుతున్నప్పటికీవీరు ఉత్సాహం జరిపి రెండుగంటలపాటు నినాదాలిచ్చారు.

...—

బలార్షా-భాజీపేట సెక్షనులో మరికొన్ని గండ్లు

సెంట్రల్ రైల్వే ప్రకటన

హైద్రాబాద్, సెప్టెంబర్ 2

సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ డివిజనల్ హెడ్ క్వార్టర్స్ నేడొక ప్రకటనలో భాజీపేట—బలార్షా సెక్షన్‌లో మనిక్‌గర్—బలార్షా స్టేషన్ల మధ్య మరికొన్ని గండ్లు పడినట్లు పేర్కొన్నది.

ఈ సెక్షన్‌లో సరాసరి రాకపోకలు యింకా ప్రారంభంకాలేదు.

వ్యభిచార స్త్రీల పునరుద్ధరణ

దేశమంతటా 24 రక్షణ గృహాల ఏర్పాటు

న్యూఢిల్లీ, సెప్టెం 2

వ్యభిచారవృత్తికి చాలమంది బాలికలు బలవంతంగా తీసుకొనిరాబడిన సంఘటనలలో ఒకటి తెలియవచ్చింది.

నజకట్ అనే బాలిక రక్షణగృహానికి వచ్చింది. ఆమె చాల చిరుప్రాయములోనే ఒక వ్యభిచారగృహ యజమానిచే అపహరించ బడింది. ఆ తరువాత తొలిసారి విటునిదగ్గరకు పంపేటప్పుడు ఆమె చాల వ్యతిరేకించినది. అయితే ఆమెను తీవ్రంగా కొట్టి భయపెట్టారు. వీలు చిక్కితే తప్పించుకొని పోవాలనే ఆమెఅనుకొంటూవచ్చింది. తనవద్దకు వచ్చే విటులలో ఒకనిని మనసారానమ్మి అతనిద్వారా పరారికావాలని ఆమె సంకల్పించుకొంది. అయితే ఆ వ్యభిచారగృహ యజమానికి అతని వివరాలన్నీ తెలుసు. ఎక్కడికివెళ్ళినా పట్టుకొనగలవాడు. అందువలన మరెక్కడికీ గాక జైపూర్‌లో తెరవబడిన రెస్క్యూ హోంకు ఆమె వచ్చినది.

ఈ రక్షణగృహానికి వచ్చేసరికి ఆమె వయస్సు 25 సంవత్సరాలు. ఆమెకు ప్రాథమిక విద్యకుమినహా చదువుగాని కుట్టువని మున్నగువిగాని రావు. తన జీవితాన్ని నాశనంచేసిన యీ వ్యభిచారాన్ని తుదముట్టించాలని ఆమె సంకల్పించుకొన్నది. జైపూర్ లో వ్యభిచారగృహాలు యెక్కడవున్నవో తనకు తెలుసును గనుక దీనికి కారకులైనవారిని అరెస్టుచేసి వ్యభిచార గృహాల్ని మూయించివేయడములో పోలీసులకు సహాయపడాలనుకొన్నది వ్యభిచార జీవితములో తన సహచరులైన బాలికల్ని రక్షణ గృహాలలో చేరేటట్లు ప్రోత్సహించినది. ఆమె కృషిద్వారా సుమారు 20మంది బాలికలు వ్యభిచారవృత్తిని వర్జించి రక్షణ గృహంలో చేరారు.

ఆమెకు మొన్ననే వివాహం అయింది. ఇప్పుడు ఆమె గృహిణిగా సుఖమయజీవితము గడుపుతూ తన పునరుద్ధరణకు దోహదం చేసినవారికి కృతజ్ఞతలు తెలుపుచున్నది. ఆమె అప్పుడప్పుడు పుట్టింటికి వెళ్ళినట్లుగా ఆ రక్షణగృహాన్ని సందర్శిస్తూ ఉంటుంది.

దేశంలో రక్షణ గృహాలు

వ్యభిచార స్త్రీల పునరుద్ధరణకు ఉద్దేశించబడిన 24 రక్షణ గృహాలు దేశమంతటా నెలకొల్పబడినవి. వివిధ రాష్ట్రాల సంఘసంక్షేమశాఖల యాజమాన్యంలో అవి నిర్వహించ బడుతున్నవి.

అట్టి రక్షణ గృహాలలో కుట్టుపని, వ్రాయడం, చదవడం, ఆటలు. నేర్పుతారు. ఫిల్ము ప్రదర్శనలు, రేడియో కూడ ఉంటాయి.

కొత్తగా చేర్చుకొనేవారిని వైద్య పరీక్షచేసి సుఖవ్యాధులకు చికిత్సచేయడానికి ఒక పార్టుటైం లేడీడాక్టరు ఉంటుంది.

——

క్రైస్తవులపట్ల నిర్లక్ష్యం?

అసంతృప్తి నెరుకపరచుటకై క్రైస్తవ రాజకీయ మహాసభ ఏర్పాటు

విజయవాడ, సెప్టెం 2

క్రైస్తవులలో ఐక్యతను పెంపొందించుటకును, ఆంధ్ర ప్రదేశ్ లో సాంఘికముగను, ఆర్థికముగను,విద్యాసంబంధముగను.క్రైస్తవులలో నధికులు కాంగ్రెసు సంస్థతో అన్ని విషయములా సంబంధ బాంధవ్యములు కలిగి యున్నను. విద్యావంతులున్నను, రాజకీయముగా తమ పలుకుబడి నుపయోగింపలేక పోవుచున్నారని భావించి రాజకీయముగా వీరి భవిష్యత్తును నిర్ణయించు కొనుటకు కొందరు విజయవాడలో సమావేశమై ఆంధ్రప్రదేశ్ క్రైస్తవ రాజకీయ మహాసభను వినుకొండలో జరుపుటకు సంకల్పించారు.

కాంగ్రెస్ సంస్థలు, ప్రభుత్వాలు హరిజనులవలె క్రైస్తవులను, అన్ని విషయములలో గుర్తించుటలేదని నేటిరోజుల్లో దేశ వ్యాప్తంగా ప్రబలియున్న అసంతృప్తిని కాంగ్రెస్ సంస్థకు రాష్ట్రమున కెరుకపరచుట యీమహాసభ ఉద్దేశము. కేంద్ర రాష్ట్ర నాయకులకు రాకనుబట్టి తేదీ వెల నిర్ణయించబడుతుంది. ఆహ్వాన సంఘసభ్యులను సమకూర్చుటకున్ను, ఉత్తర ప్రత్యుత్తరములు జరుపుటకును శ్రీ సి. హెచ్, జె. సోమయ్య (నిడుకొండ) విరాళములు స్వీకరించుటకు శ్రీ యస్. ఇ. మనోహరము (గుంటూరు) నియమింపబడ్డారు.

——

డాక్టర్ ఎన్.ఎం.జయసూర్య నేటిసాయింత్రం 5 గంటలకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాలులో "ఫాథో-ఫిజియాలజీ"అనే అంశంపై ప్రసంగిస్తారు. డా॥హార్డికర్ అధ్యక్షత వహిస్తారు. ముఖ్యమంత్రి శ్రీనీలం సంజీవరెడ్డి కూడా హాజరవుతారు.

బహుళార్థ సాధక ప్రాజెక్టుల పురోగతి

హైద్రాబాద్, సెప్టెంబరు 2

రాష్ట్రంలోని 4 బహుళార్థసాధక ప్రాజెక్టులలోనూ 1958 జూన్ తో అంతమైన 3 నెలలకాలంలో జరిగిన కృషి వివరాల నివేదిక:—

6051 మణుగుల మేలురకం విత్తనాలు, 868 మణుగుల రసాయనిక ఎరువులు పంచబడినవి. మేలురకం వ్యవసాయోత్పత్తివిధానాలనుగురించి 2320 ప్రదర్శనలు జరిగినవి. పండ్లు, కూరగాయలు 113 ఎకరాల విస్తీర్ణములో పెంచబడినవి. 28 ఎకరాలలో జపాను వరిసాగుపద్ధతి అమలుపరచబడింది. 1691 ఎరువు గుంటలు, 1602 కంపోస్టు గుంటలు త్రవ్వబడినవి. 141 మేలురకం వ్యవసాయ పనిముట్లు సప్లయిచేయబడినవి. 2024 పెరటితోటలు నాటబడినవి.

మేలుజాతి పశువులు5, పశులు 15 సప్లయిచేయబడినవి. 892 పశువులకు విత్తులు కొట్టటం జరిగింది.

3,2,84 ఎకరాలు కొత్తగా సాగైంది. 91 ఎకరాలకు నీటి పారుదల సౌకర్యం లభించింది.

17 మంచినీటి బావులు కొత్తగా నిర్మించారు. 31 బావులు మరమ్మతు చేయబడినవి. 500 సోకేజి గుంటలు త్రవ్వబడినవి. 951సాగలేనిపొయ్యిలు, 195 మరుగుదొడ్లు, నిర్మించబడినవి. 2501 గుజముల పొడవున మురుగు కాల్వలు ఏర్పాటు చేయబడినవి.

కొత్తగా మూడు పాఠశాలలు ప్రారంభమైనవి. సాంఘిక విద్యారంగంలో దిగువ ఫలితాలు సాధింపబడినవి.

1. 58 యూనిట్లు- ప్రజా సంస్థల ఏర్పాటు.

2. 6 కమ్యూనిటీ కేంద్రాలు, 3.8 వయోజన విద్యా కేంద్రాలు, 4.235 మంది వయోజనులు విద్యావంతులగుట.

10 మై. 8 ఫ. పొడవున రోడ్లు నిర్మించ బడినవి. 28 మై. 6 ఫ. కచ్చా రోడ్లు మరమ్మతు చేయబడినవి. కొత్తగా 20 సహకార సంఘాలు ఏర్పాటయినవి. 792మంది సభ్యులు కొత్తగా చేర్చబడినారు.

265 హుండీలు సప్లయి చేయబడినవి. చిన్న మొత్తాల పొదుపు ఉద్యమానికి రు. 846లు వసూలయింది. అన్ని ప్రాజెక్టులలోనూ కలసి రు- 8668 ప్రజలనుండి విరాళంగా లభించింది. ప్రభుత్వపు ఖర్చు రు. 1,56,429లు.

—...

ఇందూరులో శ్రావణపూర్ణిమ

ఇందూరు సెప్టెంబర్ 2

గత శుక్రవారం ఆర్య సమాజము, నిజామాబాదులో శ్రావణ పూర్ణిమ మహోత్సవము వైభవముగా జరిగినది. ఉదయం శ్రీ పండితసూర్యదేవశాస్త్రి పౌరోహిత్యములో బృహద్యజ్ఞము జరిగెను. తరువాత శ్రీ లలిత కుమార్ అధ్యక్షతన సభ జరిగెను. శ్రీ పండిత సూర్యదేవశాస్త్రి శ్రీమన్నారాంగుప్త శ్రీ ఎం. గంగారాం ఆర్య శ్రావణ మహోత్సవ మాహాత్మ్యమును గురించి ఉపన్యసించిరి. శ్రీ పం.సత్యవ్రత్ వర్మ శ్రీ సత్యనారాయణశర్మ శ్రీతుమ్మా రాజారాం భజనలు వినిపించిరి హైదరాబాదు ఆర్య సత్యాగ్రహములో అసువులర్పించినవీరులకుజోహారులర్పించిరి. శాంతిపాఠము అనంతరము సభ ముగిసెను.

—....

విశాఖపట్టణం రేవుకార్మికుల సమ్మె

కొందరు పనివారిని తొలగించినందుకు నిరసనగా

విశాఖపట్టణం, సెప్టెం 2

తమ సహచరులు కొందరిని తొలగించినందుకు నిరసనగా విశాఖపట్నం రేవులోని 1500 మంది స్టెవెడోర్ కార్మికులలో 1200 మంది నిన్న పనిలోకి వెళ్ళలేదు.

తగినంతపనిలేదనే కారణంగా 400 మంది కార్మికుల్ని అధికారులు తొలగించారట. (యు.పి ఐ)

——

తప్పించుకొన్న ఖైదీ తిరిగి అరెస్టు

విజయవాడ, సెప్టెం 2

వంటగది గోడకు కన్నంపెట్టి నిన్న సబ్ జైలునుండి పరారి అయిన ఇజాయిల్ అనేవానిని నిన్నరాత్రి యేపట్టణ పోలీసులు ఖాస్కరరావుపేటలో అరెస్టు చేశారు

మద్యనిషేధ నేరాలపై అతడు ఏడాది కఠినశిక్షను అనుభవిస్తున్నాడు.

—....

బన్సీలాల్ వ్యాస్ వర్ధంతి

హైద్రాబాద్, ఆగస్టు 2

గురుకుల ఘటకేసర్ వ్యవస్థాపకుడు శ్రీబన్సీలాల్ వ్యాస్ వర్ధంతిని ఆసంస్థకోసంనివారు జరుపుకొన్నారు. "కులమాత" శ్రీమతి జానకీదేవి మూడురోజులపాటు నిరాహారదీక్షను పూనుకొన్నది. "యజ్ఞం" కూడా జరిగింది.

కుష్ఠువ్యాధి నివారణోద్యమం

న్యూఢిల్లీ, సెప్టెం 2

కుష్ఠువ్యాధి నివారణోద్యమాన్ని మరింత తీవ్రంగా అమలు జరపాలని కేంద్ర ఆరోగ్య మంత్రి శ్రీ డి. పి. కర్మార్కర్ కుష్ఠువ్యాధి నివారణ సలహాసంఘం సమావేశానికి ఇటీవల ప్రారంభోత్సవము జరుపుతూ ఉద్బోధించారు.

విజయం లభిస్తూఉంటేనే కుష్ఠువ్యాధి నివారణ. చికిత్సా కార్యక్రమాలను శీఘ్రంగానూ, ఉత్సాహంతోనూ అమలుజరుపడం సాధ్యపడుతుందని అది బృహత్తర కార్యక్రమమనీ ఇప్పుడిప్పుడే ఆ సమస్యలను పరిష్కరించేందుకు కృషిసాగుతోందని శ్రీ కర్మార్కర్ అన్నారు.

ప్రభుత్వానికీ, అనధికారసంస్థలకూ మధ్య సహకారం మరింత ప్రయోజనకారిగా ఉండాలంటూ సలహాసంఘం చేస్తున్నకృషినిమంత్రికొనియాడారు.

కుష్ఠురోగులు చికిత్సా కార్యక్రమాలపట్ల శ్రద్ధ చూపిస్తూ ఉండడం ముదావహమనీ, నూటికి 60 నుంచి 65 మంది వరకూ రోగులు యీ చికిత్సా కేంద్రాలకు హాజరు అవుతున్నారనీ, అయితే, యీ చికిత్సవల్ల ఎంతమంది ప్రయోజనం పొందుతున్నారో ఇంకాశ్రద్ధగా పరిశీలించవలసి ఉందనీ, ఏ ప్రాంతంలోనైనా వ్యాధి ప్రబలంగా ఉన్నప్పుడు, ఆ వ్యాధి ప్రాబల్యం తగ్గేవరకూ చికిత్సా కార్యక్రమాలను నిర్వహిస్తూనే ఉండాలనీ ఆయన అన్నారు.

దేశంలో ప్రబలంగా ఉన్న వ్యాధులను గురించి ఆరోగ్య మంత్రిత్వ శాఖ కరపత్రాలను ప్రచురించ తలపెట్టిందనీ, సామాన్యుడికికూడా అర్థమయ్యేటట్లు వాటిని వైద్య నిపుణులు తయారు చేస్తున్నారనీ కుష్ఠువ్యాధిని గురించి డాక్టరు ధర్మేంద్ర రచించిన కరపత్రంకూడా ముద్రణకుద్ధంగా ఉందనీ, త్వరితంగా ప్రచురించేందుకు వీలుగా ఆ కరపత్రాన్ని సలహాసంఘం త్వరగా ఆమోదించవలసిందని అంటూ ఆరోగ్యమంత్రి తన ప్రసంగాన్ని ముగించారు.

.....

భర్తహత్యనేరంలో శిక్షతగ్గింపు

హైద్రాబాద్, సెప్టెంబర్ 2

భర్తను హత్యచేసిన నేరానికి రమణమ్మ అను ఆమెకు వరంగల్ సెషన్స్ జడ్జి విధించిన యావజ్జీవ శిక్షను మూడుసంవత్సరాల శిక్షగా తగ్గించి తన కూతురు తనవెంటపంపుమని కోరినది. భర్త అంగీకరించకపోవడంపై కోపోద్రిక్తయై ఆతన్ని హత్యచేసినది.

ఈ కేసును న్యాయమూర్తులు కె. బాసిరెడ్డి సూర్యనారాయణరాజులతో కూడుకొన్న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు విచారించినది. ప్రాసిక్యూషన్ కథనాన్ని అనుసరించి రమణమ్మ తనభర్త వెంకటరాములతో కలసిఉండుటలేదు. ఈ మెకుగల కూతురు తండ్రివద్ద పెరుగుచున్నది. 1957 మార్చి 28వ వరంగల్ జిల్లా గోవిందరాజులు గుట్టలో శాపురముంటున్న తన భర్తవద్దకు వెళ్లి తన కూతురు తనవెంటపంపుమని కోరినది. భర్త అంగీకరించకపోవడంపై కోపోద్రిక్తయై ఆతన్ని హత్యచేసినది.

దక్షిణ రాష్ట్రాలలో 31 కొత్త కంపెనీల స్థాపన

ఆంధ్ర ప్రదేశులో తొమ్మిది

మద్రాసు, సెప్టెం 2

1958 జూన్ 30 తో అంతమైన అర్థ సంవత్సరంలో ఆంధ్ర ప్రదేశ్‌లో 9 కొత్త కంపెనీలు రిజిస్టరయినాయి. వీటితో కలుపుకుని దక్షిణ మండలంలోని నాలుగు రాష్ట్రాలలోను పై అర్థ సంవత్సరంలో మొత్తం 31 కొత్తకంపెనీలు 622.83 లక్షల రూపాయల అధికారం పొందిన మూలధనంతో రిజిస్టరయినాయి. వీటిలో 39 మద్రాసుకు, 20 కేరళకు, 18 మైసూరుకు చెందినవున్నాయి.

కేరళలో రిజిస్టరయిన కొత్త కంపెనీలలో రెండు ప్రభుత్వ కంపెనీలు. కేరళ సైకిల్సు ప్రయివేటు లిమిటెడు ఒకటి. దీని అధికారం పొందిన మూలధనం 25 లక్షల రూపాయలు. రెండవది కేరళవాటర్ ట్రాక్సుపోర్టుకార్పొరేషను ప్రయివేటు లిమిటెడు. దీని మూలధనం 1 కోటి రూపాయలు.

ఈ అర్థం సంవత్సరంలో 60 కంపెనీలు రద్దు అయినాయి. మరో 127 కంపెనీలు, లాభాలు ఆశించని కంపెనీలు మూడు, రెండు లిమిటెడు కంపెనీలు రిజిస్టరు నుంచి తొలగించారు. కొత్త కంపెనీలస్థాపనవల్ల, పనిచేస్తున్న కంపెనీల మూలధనం పెరుగుదలవల్ల ఈ అర్థ సంవత్సరంలో మొత్తం పెట్టుబడి 459.71 లక్షల రూపాయలు. ప్రభుత్వయాజమాన్యంకిందగల సైవేలి లిగ్నైటు కార్పొరేషను ప్రయివేటు లిమిటెడు మూలధనం 220 లక్షల రూపాయలు. ఇదేఅన్నింటిలోకి పెద్దది.

వివిధ కంపెనీలు, ఆకంపెనీలఉద్యోగులపైన పై సమీక్షా కాలం లో174 కేసులు పెట్టగా 89 కేసులలో ముద్దాయిలపైచర్యతీసుకోడం మిగిలినవార